శ్రీ పి. వి నరసింహారావు:—ఎవ్వరైనా వారు అడగవలసిందే, నేను సమాధానం చెప్పాల్సిందే. వారి ఉపన్యాసంలో చెపితే నేను సమాధానం చెప్తాను. Off-hand గా ఒక్కొక్క point మీద చెప్పడంకష్టం. Let the speeches start.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.—అధ్యక్షా,

"నత్వహం కామయేరాజ్యం,
నస్వర్గం న పునర్భవం
కామయే దుఃఖతప్తానాం
ప్రాణినా మార్తినాశనమ్"

అది మానవునియొక్క లక్ష్యం ఐహికమైన కోరికలుకోరి పశువుగా వ్యవహరించి, చివరివరకు పశువుగాపోయేబదులు ఉన్నతాశయంతో మానవసేవ చేయటం ప్రధానం అయితే తన ఆస్థిగాని తన కోరికగాని మానవసేవలో [illegible],

అంకితంచేయడం మానవత్వానికే ప్రాతిపదిక అది ఒకరు దేముడిరూపంలోచేస్తారు, ఒకరు మానవసేవ రూపంలోచేస్తారు. ఒకరు దీనజనసేవలోచేస్తారు. ఒకరు విద్యావిషయ ప్రచారంలో చేస్తూఉంటారు అట్లా ఏర్పడినదే యివ్వాళ దేవాదాయ ధర్మాదాయాలు అయితే దేముడిమీద విశ్వాసంలేని వాళ్ళు చాలమంది ఉన్నారు అని చెపుతారు ఇది communists మీద చెపుతారు అది వాళ్ళు conviction క్రింద ఉన్నారు. కాని దేముడిపేరు చెప్పుకొని దేముడిమీద విశ్వాసంలేకుండా దేముడు నాక్రింద వాడు అనుకొని దేముడిసొమ్ము అంతా నేనే తినడానికి తయారై నాను అనే వాళ్ళు ఎవరు అంటే-ముగ్గురు ఒకరు దేముడిమీద విశ్వాసంలేనటువంటి అర్చకుడు, రెండవది ఉదాత్తంగా దానం చేసినవాడి కొడుకు, ఇది నాకు రాకపోయెనే అని దిగులుపడేవాడు మూడవది, ఇవ్వాళ ప్రభుత్వంఏర్పచినటువంటి Endowments Department. ఎందువల్లనంటే డబ్బు అంతా తమకోసమే ఉన్నదని అందువల్ల ఇన్నాళ్ళనుంచి కట్టుబాటులేకుండా ఉన్నశాసనాన్ని కొంత order లోకి తీసుకువచ్చాము అన్నారు చాలరోజులనుంచి అడుగుతున్నాను. మద్రాసు రాష్ట్రంలో శాసనం ఏర్పడినది అప్పుడు 5,6 శాసనాలుగా ఉండేది. తిరుపతిదేవస్థానానికి ఒకశాసనము, రాష్ట్రం మొత్తానికి ఒక శాసనము ఉండేది దానికి Endowment Board అని, ఒక ఆఫీసరునువేస్తూ ఉండేవారు ఆదికాకుండా చివరి పరిస్థితులలోకి వచ్చేటప్పటికి ఒక Consolidated Act మద్రాసు రాష్ట్రానికి ఏర్పడ్డది. అదే ఆంధ్రప్రదేశ్ లోకి వచ్చినది. ఆంధ్రరాష్ట్రం ఏర్పడగానే ఈ Act ను సమగ్రంగా చేయాలని, అప్పుడు, విశ్వనాథంగారు Endowmentsకు అధిపతిగా ఉండేవారు, మంత్రిగాకోరడం జరిగింది. ఒక కమిటి వేశారు. ఆ కమిటి report పూర్తిచేయక పూర్వమే ప్రభుత్వం రాలిపోవడం జరిగింది. తరువాత ఆ report వచ్చినది. తరువాత మనం యిక్కడికి వచ్చినప్పుడు యిక్కడ తెలంగాణా area లో చాల పెద్ద పెద్ద దేవాలయాలు ఉన్నాయి. endowments ఉన్నాయి. కాని ఒక్క అనుమానం వస్తున్నది Constitution ప్రకారంగా secular state. మనది అంతా ఒక దేముడు అనేది కాదు. అయితే దేముడి ఆస్తిని ప్రభుత్వం అజమాయిషీలోకి తీసుకోవలెనా లేదా అనే సమస్య వచ్చినప్పుడు అది దుర్వినియోగము కాకుండ ఉండడము కోసమని ఆస్తి తీసుకోవాలి. రెండవది—ఆస్తిలో రెండు రకాలున్నవి. స్థిరాస్థి, చరాస్థి డబ్బు వగైరాలు, స్థిరాస్తి భూమి మొదలైనవి. రామస్వామి అయ్యర్ గారి కమిటీ వేశారు, సెంట్రల్ ఎండోమెంట్సు కమిషన్ వారి రిపోర్టు వచ్చేంత వరకూ ఆగుతాం అన్నారు. ఆ రిపోర్టువచ్చి దాదాపు మూడు సంవత్సరాలు దాటిపోయింది ఇవ్వాళ్టికైనా ఒక బిల్లు తీసుకువచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. బహుశా యీ అభినందనలు సరాసరి వారికి వెళ్లవు అనుకుంటాను. వారి ద్వారా ముఖ్య మంత్రిగారికి అందాలి, ఎందుకంటే వారు proxy కాబట్టి ఇందులో యింకొక చిక్కుకూడా వున్నది. నరసింహారావు గారు తమకున్న పున్నతాదర్శాలతో యీ బిల్లును రూపొందించి తీసుకువస్తున్నారు. కాని ఆచరణలో ఆయనే దీనిని అమలు జరిపినప్పుడు, యింకొకరు నడుపుతారు బిల్లును సైలెంట్ చేసినవారే ఆచరణలోకూడా నడిపినట్లయితే వారు సక్రమంగా తమ ఆశయాలు అమలు జరిగేట్లు చూడడానికి అవకాశముంటుంది. ప్రయోగకరంగా వుంటుంది.

కాని, దీనిని అసలు జరిపేది యింకొకరు. ఈ చిక్కు యిందులో వున్నది. ఇంకొక విషయం—సెక్యులర్ స్టేట్‌లో ఒక మతానికి సంబంధించిన దేవాదాయ ధర్మ దాయాలను మాత్రమే కంట్రోలు చేస్తామనడం అల్ట్రావైరస్ అవుతుందేమోననే అను మానంకూడా నాకు వున్నది. అసలు దేవాదాయలు, ధర్మాదాయాలు కంట్రోలుచేసే అధికారం ప్రభుత్వానికి లేదా ? అంటేవుంది అది ఏ విధంగావుంది అంటే—ఒక మతం అనేగాక, అన్ని దేవాదాయ ధర్మాదాయాలను రెగ్యులేట్‌చేసే అధికారం వుంది. ఆ విధంగా చేయాలి. సెక్యులర్ స్టేట్ అయినప్పుడు ఒక్క హిందూమతానికే సంబం ధించి ఎట్లా చేస్తారు ? అని అంటే దానికి నరసింహారావుగారు జవాబు యిచ్చారు. "మేము ఒక మతానికేకాదు దీనిలో పెట్టింది, సిక్కు, జైన, పారసీక, మొదలైన మతాలు దీనిలో వున్నవి'' అన్నారు అవేగాక, మనదేశంలో, ఆంధ్రదేశంలోకూడా, మహమ్మదీయమతం, క్రిస్టియన్ మతం యివి రెండూ వున్నాయి. వాటికికూడా దీనిలో ఎందుకని అన్వయింప జేయడానికి ప్రయత్నించారు ? అయితే దానికి ఒకటి చెబుతారు- వక్ఫ్‌బోర్డువుంది వేరే ఆక్టువుంది దాని క్రిందపెడతాం అని అనవచ్చు. నేననేదేమంటే— మనం సెక్యులర్ స్టేట్‌లో వున్నాం ఆయా మతాల వారియొక్క అభిప్రాయాలలోనికి వెళ్ళడం లేదు, వారి సాంప్రదాయాల విషయంలో వారికి సంపూర్ణ అధికారం యిచ్చు కోండి. వారే దానిని నిర్వహించుకోవచ్చు వారికివచ్చే రెవిన్యూ, వారి ఆస్తుల విషయంలో మాత్రం ఏ విధమైన మిస్‌ప్రోప్రియేషన్ జరుగకుండుటకుగాను యిక్కడ అవకాశముండాలి. కాన్‌స్టిట్యూషన్ మనకా అధికారం యిచ్చింది. ఇంక, వీటి నిర్వహణ విషయమున్నది అసలు మన దేవాలయాలలో ఎంతెంత ఆస్తివున్నదో యింతవరకూ తెలియడం లేదు ఇదివరకు ఆస్తులన్నీ అర్చకులచేతిలో వుండేవి. తరువాత, హెరిడిటరీ ట్రస్టీస్‌వున్నారు ఎక్కడయినా మిస్‌మెనేజ్‌మెంటు జరిగితే గవర్నమెంటు తీసుకోడానికి ప్రయత్నించింది. అట్లాగే ట్రస్టీస్ ఎక్కడయినా లేకుండాపోతే, అక్కడకూడా తీసుకుంటుంది. ఈ విధంగా తీసుకుంటున్నప్పుడు, ఆంధ్రరాష్ట్రంలో జరుగుతున్న దురదృష్టకరమైన విషయమేమిటంటే—ప్రభుత్వం ఎవరినైతే ట్రస్టీస్‌గా నియమించిందో, వారు ఆ డబ్బును మింగుతుంటే, వారు అప్తు లైతే మెదలకుండా వూరుకున్నది. ప్రభుత్వానికి సంబంధించినవారు కాకపోతే విచారణ చేసినది ఇప్పుడు చనిపోయినవారిపేర్లు చెప్పటం న్యాయంగా వుండదు కాబట్టి నేను చెప్పడం లేదు. గుంటూరుజిల్లా సంగంజాగర్లమూడి దేవాలయంలోవున్న ఆస్తి ఏమైనదని ప్రశ్నవేస్తే జవాబుచెప్పరు అలాగే గుంటూరుజిల్లా కోటప్పకొండ దగ్గర వున్న డబ్బును మొత్తం వసూలు చేస్తున్నారా గవర్నమెంటు ఎంతో ఖర్చు పెడుతున్నది కాని, ఆ ధర్మకర్తలనుండి వసూలు చేయడం మాత్రం చాత కావడం లేదు ఇందాక రామచంద్రారెడ్డిగారు అడిగారు. ముందుగా సెలెక్టు కమిటీ దశలోనైనా ప్రభుత్వం ఒక పని చేయాలి. మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్ని దేవాలయాలు వున్నాయో, వంద కానివ్వండి రెండు వందలు కానివ్వండి, మూడువందలు కానివ్వండి, వాటి ఆస్తి ఎంత వుందో, రాబడి ఎంతవుందో, ఆ వివరాలన్నీ స్థిరాస్తి, చరాస్తి—ముందు సంపాదించాలి. అప్పుడే అన్ని విషయాలూ సమగ్రముగా అర్థమవుతాయి. ట్రస్టీలను నియమిస్తే, వారు

యీ ఆస్తి అంతా తమదేననుకుంటున్నారు. ఆవిధంగా ప్రవర్తిస్తున్నారు. గాంధీగారి భాషలో ట్రస్టీ అంటే ప్రజాక్షేమంకోసం ఆ డబ్బును వినియోగించడానికి ఏర్పరచబడినవాడుగా వుండేది. యీనాడు ట్రస్టీలు తమ స్వంత పనులకోసం అప్పగించబడిన నిధిగా దీనిని భావిస్తున్నారు. అందువల్లనే యీ ఆస్తులన్ని సద్వినియోగం కాకుండా పోతున్నవి. దేవస్థానం ఆస్తులు దుర్వినియోగం కాకుండా చూడాలి దేవస్థానాలకు ఆస్తులు పెరిగిపోతున్నవంటే అందుకు మనం దిగులు పడవలసిన అవసరంలేదు, సంతోషించాలి దైవకార్యం నిమిత్తం వుపయోగపడాలని భక్తిగలిగినవారు విరివిగా యిస్తున్నారు అందువలన ఆ ఆస్థి దీనికొరకు వుపయోగ పడితే సంతోషం కలుగుతుంది తిరుపతి దేవస్థానానికి సంబంధించి ఒక విషయం చెప్పవలసి వున్నది ఉత్తరదేశంలో 'పండాలు' అనేవారు వుండేవారు. తిరుపతి దేవస్థానానికికూడా ఆ బెడద వుండేది గూడూరు స్టేషన్ వచ్చేటప్పటికి పట్టుకునేవారు జనాన్ని. వాటిని రెస్ట్రిక్ట్ చేయడానికి అన్నారావుగారు ఎంతో కృషి చేశారు అందుకు ఆయనను అభినందించాలి ఆవిధంగా అభినందించకపోతే వచ్చిన మార్పులను గ్రహించనివాడనవుతాను నేను అయితే యిక్కడ ఆ వుద్దేశం మాత్రం అప్‌సెట్ అయింది. ఇప్పుడు అక్కడ పాండాలు లేరుగాని, పాండాలను మించిన గుమాస్తాలు, ఉద్యోగులు ఎక్కువ అయ్యారు అంతకంటే ఎక్కువగా తినడం మొదలుపెట్టారు. అది మార్చకపోతే మాత్రం ఆ ఉద్దేశమే దెబ్బతింటుంది. ఈ ఆస్థులు లెక్కించడంలో యింకొక సమస్య కూడా వుంది ప్రతి వూళ్లోను జమాబందీ లెక్కలలో 'పంచరత్నాలు' అని ఒక ఎక్కౌంటు వుంటుంది దేవాలయ, ధర్మాదాయాలకు సంబంధించి అయిదు విధాలైన ఆస్థులు యీ లిస్టులో వ్రాసివుంచే వారు వాటిని గౌరవంగా 'పంచరత్నాలు' అనేవారు. జమాబందీలో పంచరత్నాలు చూశాము అని వ్రాసేవారు. ఇవాళ పంచలూ లేవు, రత్నాలూ లేవు, భూములన్నీ యింకోవిధంగా పోయాయి తోటలు తోపులకు మంచినీటి సదుపాయం కలిగించడానికి, విద్యాసంస్థలకు యివ్వడానికి మొదలైనవాటికి సంబంధించి యీ పంచరత్నాలను ఏర్పాటు చేసేవారు ట్రస్టీలు ఆప్రకారం వినియోగించాలని అందులోని వుద్దేశం అవి యిప్పుడు లేవు. అందువల్ల లెక్క తేలకుండా పోతున్నది ఈ ఆస్థుల విషయంలో యిప్పుడు కమిషనర్‌ను వేశాము అంటున్నారు. గవర్నమెంటు డైరెక్టరేట్ పాలసీ ఎత్తుకుంటే నాకు అభ్యంతరంలేదు. కాని, కమిషనర్‌ను, డైరెక్టరేట్ సెక్రెటేరియట్‌ను వేరే వుంచుతున్నది డైరెక్టరేట్‌కు సర్వాధికారం, అందుచేత ఆయనపై కంట్రోలు రెవిన్యూ బోర్డుకు వుంటుంది రెవిన్యూ బోర్డు కొంత సెక్రెటేరియట్‌లో వున్నది అందువల్ల యీ సంఘర్షణ తేలకుండా వున్నది. దీనిని తేల్చడానికి డైరెక్టుగా సెక్రెటేరియట్‌ను వుంచుతున్నారా, లేక డైరెక్టరేట్‌కు సర్వాధికారాలు యిస్తున్నారా? కమిషనర్ అనగానే, డెప్యూటీ కమిషనర్ వుంటారు. జాయింట్ కమిషనర్‌కు వుండే అధికారాలు తరువాత నిర్వచిస్తామంటున్నారు. కొత్త ఆఫీసును ఏర్పాటు చేస్తున్నప్పుడు, కొంతమంది ఆఫీసర్లను ఏర్పాటు చేస్తున్నప్పుడు వారి అధికారాలు కూడా అప్పుడే నిర్వచించడం చాలా అవసరం. లేకపోతే వారిపై యిన్‌స్పెక్షన్ ఎవరికి వుంటుందో తెలియదు. తరువాత, దీనికి కావలసిన ఖర్చునంతా

ప్రయారిటీస్‌లో వేస్తామంటున్నారు. ప్రయారిటీ అంటే దేవుడికి సరిగా అర్చన జరుగుతున్నదా, లేదా అనేదేమీ చూడరు; అర్చకుడు తిన్నాడా, లేదా అనే ప్రశ్నలేదు; మొట్టమొదట డబ్బుగనుక లేకపోతే, దేవుడి ఆస్తిని బజార్లో అమ్మి వాడికి కావలసిన ఖర్చులకు తీసుకుంటారు. దానికా ఆయన ట్రస్టీ? ఆ ప్రకారంగా అయితే, ఏ సంవత్సరం అయితే ఆ సంవత్సరం ఆ పొలాన్ని అమ్మేయమంటారు. సంవత్సరానికి కాస్త కాస్త అమ్ముకుంటూవుంటే - అక్కడ కూర్చున్నవారు వసూలు చేయరు. మనం దేవాలయాలను ధర్మాలయాలను, వాటి ఆదాయాలను అభివృద్ధి కోరుతున్నామా, లేక రోజుకు ఒక లెక్క ప్రకారం కొదుక్కు తినడానికా? ఈ పద్ధతి మారవలసిన అవసరం వుంది. ఇది మొత్తంగా వున్నది. దేవాలయాల భూములమీద పెత్తనమంతా వీరికి వున్నది. దేవాలయాల ఆస్తికి సంబంధించినంతవరకు సీలింగ్స్ నుంచి మినహాయించారు. దేవుడికి వున్నదికదా అని మినహాయించారు. ఓనింగ్ ఉన్నప్పటికి టెనెన్సీ ఆక్టునుంచికూడా తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇండియాలో బీహారు, యు పి. ఢిల్లీ ఆక్టులు, త్రిపుర ఆక్టు - నాలుగింటిలోను టెనెంట్స్‌కు యిచ్చి వుంచారు. మా తాలూకాలో కొన్ని దేవాలయాలు వున్నాయి. వాటి ట్రస్టీలు ఆస్తిపరులు. కాని వారి భూమి ఎక్కడిది అంటే-ఎల్లుండి సాయంత్రం ఆ భూములను వేలం వేసినట్లయితే వాళ్ల బజార్లో వుండవలసిందే. దేవాలయం ఆస్తిని తమ ఆస్తి క్రింద చేసుకుంటున్నారు. దేవుడి ఆదాయం వేయి రూపాయలు అంటున్నారు. ఎంక్రోచ్‌మెంట్స్ అన్నీకూడా తీసేస్తామన్నారు. దేవాలయానికి సంబంధించిన ఆస్తులు ఎక్కువగా ఊరికి ఆనుకొని వుంటున్నాయి. ఊరు ఎక్స్‌టెన్షన్ కావాలంటే...

శ్రీ పి. వి. నరసింహారావు:— టెనెన్సీ చట్టం గురించి చెప్పారు, అది అప్లై కావాలంటారా, వద్దా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— టెనెన్సీ అప్లయి కావాలని చెప్పుతున్నాను. ఆ టెనెన్సీ వారికే వుండిపోవాలి. టెనెన్సీ రైతుకు అమలు చేయాలి; ఎగ్జంప్షను కావడానికి వీలులేదు. దేవదాయ, ధర్మదాయ భూములను టెనెన్సీనుంచి [illegible] చేయనక్కరలేదు. ఇప్పటికి టెనెన్సీ క్రింద వున్నవారు ఎవరంటే — [illegible] పట్టుకోలేదు. అమరావతి దేవాలయం, పొన్నూరు దేవాలయం, కంటిపేట [illegible] కొండ దేవాలయాలు వున్నాయి. మంత్రిగారు ఒక జాబితా యిస్తే ఏయే దేవాలయాలకు ఎంతెంత పొలాలు వున్నాయో నేను ఒక జాబితా యివ్వగలిగేవాణ్ణి. [illegible] ఆక్రమణ చేసుకొని ఖర్చు చేసుకుంటున్నవారెవ్వరిని కదిలించడం లేదు. [illegible] అతనే. వేలంపాట లేదు. అంతర్వేది దేవాలయానికి సంబంధించి [illegible] 800-900 ఎకరాల స్వాధీనం చేసుకుంటే [illegible] అన్నారు, [illegible] అధికారం [illegible] గ్రామాలలో [illegible] దేవాలయ స్థలాలు వున్నాయి. [illegible] కట్టుకోడానికి అక్కడ తప్ప వీలులేదు. [illegible] దేవాలయం ఆస్తి యివ్వడానికి వీలులేదు కాని అది అమ్మి [illegible] కొనవచ్చు. [illegible] [illegible] పొలాలు యిచ్చేటట్లయితే ఆ ఊరు పెరగడానికి వీలవుతుంది. [illegible] మెంటుగా కాకుండా, ఒక ప్లాను ప్రకారం యివ్వవచ్చు. ఎక్స్‌టెన్షనుకు కావలసి

ప్లానులు వేయకపోతే అక్కడకు ఎవరోపోయి చేరుతున్నారు వారిని తీసివేయడానికి వీలులేదు, వుంచడానికి వీలులేదు ఇటువంటి కార్పస్ డెవలప్‌మెంటు ఎక్కువ అయ్యేటప్పటికి ఉపయోగం లేకుండా పోతున్నది. మనం చట్టంలోనే గ్రామాలకు, పట్టణాలకు అనుకుని వున్న దేవాలయ స్థలాలు యిళ్లకు యివ్వడానికి వీలుగా అమ్మి, ఆ డబ్బుతో మరొకచోట కొనుక్కోడానికి అవకాశం వుండేటట్లు చేస్తే బాగుంటుంది. ధర్మాదాయమంటే విద్యా సంస్థలు, చలివేంద్రలు, సత్రాలు వున్నాయి. అధికారులకు ఇష్టం వుంటేవారు తిన్నా ఫరవాలేదు అనుకుంటారు, ఆస్థి చాల తక్కువ, ఏమీలేదని వ్రాస్తారు. లేకపోతే ఆ ఆస్థిని ఇన్‌ఫ్లేట్ చేసి ఎంత అయినా ఖరీదు వస్తుందంటారు. దేవాలయాల అర్చకులను వుంచడమా లేదా అనేది—మన రాష్ట్రంలో వచ్చిన పొలిటికల్ గ్రూప్స్, గ్రూప్స్ తగాదాలవల్ల ఒకరు దేవాలయం లాక్కోడం, ఇంకొకరు అర్చకులను లాక్కోడం, ఈవేళ అన్నవరం దేవాలయం ట్రస్టీకి యీవేళ యింత డబ్బు ఎందుకు యిస్తున్నారని అడుగుతున్నాను. ఆలోచిస్తున్నాము అన్నారు ఆలపాటి వెంకట రామయ్యగారు. ఆ ట్రస్టీకి దాదాపు లక్ష రూపాయలు యిస్తున్నారు. ఆ ట్రస్టీ ఏమి చేస్తున్నాడు ? అసలు ప్రభుత్వం నిర్వహించలేదా ? దేవుడి ఆస్థి అంతా ఆయనకు యిస్తున్నారు. ఇప్పుడు అటువంటి ఇండివిడ్యువల్స్‌ను బలపరచడమా లేక దేవుడిని బలపరచడమా ప్రభుత్వం పని ? దేవాలయాలకు, ధర్మదాయాలకు వున్న ఉద్దేశాలు అమలు చేయడం మన ప్రభుత్వ ధర్మమని చెబుతున్నాను. ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ వున్నాయి. వాటిని నడపాలి వేదం, పురాణాలు, ఆగమశాస్త్రం-ఇవన్నీ ఉపయోగపడతాయా లేదా అంటే - యీ వేళకి అవి అవుట్ ఆఫ్ డేట్ అని నేను అనుకోవడం లేదు. వాటిని ప్రోత్సహించాలి. అటువంటివాటి ఉచ్చారణ, ఉదాత్తత వుంచకపోతే తరువాత మ్యూజిక్ క్రింద అయినా ఎంజాయ్ చేసేస్థితి లేదని బాధ పడతారు. యాంటిక్విటీ క్రింద వాటిని పోషించవలసిన అవసరం వుంది. వేదశాస్త్రములు, ఆగమశాస్త్రాలు - వాటి పాఠశాలలు పెట్టించాలి. ఆగమశాస్త్రమంటే దేవుని పూజకు సంబంధించి మాత్రమే కాదు అందులో ఆర్కిటెక్చర్ కూడ వుంది. ఏయే దేవాలయాలు ఎట్లా కట్టాలి; కొలతలు అవీ - వాటికి సంబంధించిన శాస్త్రం అది. వాటిని తెలుగులోకి అనువాదం చేసి - సివిల్ ఇంజనీరింగ్‌లో ఒక భాగంగా పెట్టడానికి అవకాశం వుంది. దేవాలయాలలో పుస్తకాలు కొనడంలో — అక్కడ చతుర్వేదాలు వుండేటట్లు చేయవచ్చు. చతుర్వేదాలు ఎవరూ డబ్బు పెట్టి కొనుక్కోలేరు. దేవాలయాలకు డబ్బు వుంది కనుక మంచి పుస్తకాలు కొని వుంచవచ్చు అందరూ చదువుతారా అంటే కొంతమంది అయినా తప్పకుండా చదువుతారు. రేర్ బుక్స్ లేక్ పర్సనాలిటీస్ చదువుతారు తప్ప అంతా చదవరు. కావాలంటే దొరకకుండా ఉన్నది. ఉదాహరణ చెబుతాను — బెల్లంకొండ రామారావు గారు 1927వ సంవత్సరంలో చచ్చిపోయారు. ఆయన గీతమీద వ్యాఖ్యానం వ్రాశారు, దానిని సంస్కృతంలో వ్రాశారు; తెలుగులో అచ్చు వేశారు. సంస్కృతం వచ్చినవాడికి తెలుగులో ఇది ఉపయోగపడదు; తెలుగే వచ్చినవాడికి సంస్కృతంరాదు. ఇటువంటి వాటిని మనం పోషించకపోతే ఎవరు పోషిస్తారు? మంత్రులకు చీరెలు ఇచ్చేబదులు, ఊరేగింపులకు ఖర్చు పెట్టేబదులు, బ్రహ్మోత్సవాలు చేసేబదులు—వాటిని

చేయడం అవసరమని నేను చెబుతున్నాను. Educational institutions ప్రభుత్వం స్వాధీనపరుచుకున్న తరువాత అక్కడ చదువు లేకుండా చేయడానికి పూర్తి ప్రయత్నం చేస్తున్నారు. ఒక లిస్టుఇస్తే తెలుస్తుంది. నాలుగైదు ఉదాహరణలు చెప్తాలంటే లిస్టులేదు. భావనారాయణస్వామి దేవాలయం, పొన్నూరులో ఒక స్కూలు ఉన్నది. శారదా నికేతనం ఉన్నది, దానిని ప్రభుత్వ ladies college చేద్దాము అనుకున్నారు. ఆంధ్ర దేశ movement లో అది ఒక historical event, 1921 వ సంవత్సరంలో జాతీయోద్యమంలో ఏమి చేయాలనుకున్నపుడు ఉన్నవ లక్ష్మిబాయమ్మ, లక్ష్మినారాయణ దంపతులు సర్వ త్యాగాలు చేసి దానిని నడిపించారు. ఈనాడు అది ఎలిమెంటరీ స్కూలుగా ఉన్నది. అది Endowment డిపార్టుమెంటు క్రిందనే ఉన్నది. అటువంటి వాటిని ఎందువల్ల మనం పోషించకూడదు? దేవాలయాలకు వచ్చే ఆస్తి ఏమి అవుతోంది — ఊరికే తినిపోవడమేనా? మనకు assessment లేదు. కమీషనర్లు తినేస్తున్నారు. గుంటూరు దగ్గర పెదకాకానిలో మల్లిఖార్జున దేవాలయం ఉన్నది. ప్రతి ఆదివారం వేలకొలది జనం వస్తారు. బాగా ఆదాయం వస్తుంది ఏమవుతున్నది ఆదాయం అంతా? అర్చకుడుతిన్నా ఏమో అనుకోవచ్చు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు తినేస్తున్నాడు. అన్నీ లారీలలో గుంటూరుకు పంపి అమ్మేస్తున్నాడు. ఎక్కడో ఒక చోట ఇట్లా జరగడం లేదు. Isolate చేసి నేను చెప్పడం లేదు. ప్రతి దేవాలయంలోను జరుగుతూనే ఉన్నది. కనుక దుర్గ దేవాలయంలో ఒక తగాదా వచ్చింది. ఒకడు కొబ్బరికాయ ఇచ్చాడు. ఆ కొబ్బరికాయ లోపల వేసుకుని అంతకు ముందు కొట్టిన కొబ్బరికాయలో సగ భాగం ఇచ్చాడు. అతడు నేను ఇచ్చిన కొబ్బరి కాయ నాకు ఇవ్వండి అన్నాడు. నువ్వెవ్వడివి అడగడానికి అని తన్నారట. ఆ రిపోర్టు మంత్రి వెంకట్రామయ్యగారికి వచ్చింది, ముఖ్య మంత్రిగారికి వచ్చింది, చలపతిరావుగారికి, విశ్వనాథంగారికి, నాకు వచ్చింది. ఏమిచేస్తాం? కొబ్బరికాయ ఎక్కడ ఉంది అంతా అయిపోతే. Spirit of tolerance లేకుండా పోతున్నది. మీకు నాకు దేవుడిమీద విశ్వాసం, ఉన్నదా లేదా అనేది వేరే సంగతి. దేవుడివద్దకు పోయి కొబ్బరికాయ కొట్టేవాడు ఎంతో విశ్వాసం ఉండబట్టే కొట్టాడు. ఇంటికి పోగానే ఆడవాళ్లు అడుగుతారు అసలు కొబ్బరికాయేనా తెచ్చారు అని. మన కొబ్బరి కాయ ఇవ్వలేదు, వేరేదానిలోది ఇచ్చాడు అంటే sentiment ఎంత upset అయిపో తుందో ఆలోచించండి. దేవుడనేది sentiment మీద ఆధారపడి ఉన్నది. Endowments అనేవి sentiment మీద ఆధారపడి ఉన్నాయి. అది wound అయిన తరువాత మనం ఏమి చేయలేము. ఆస్తి ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటే. దేవుడు ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే. Sentiment తోనే God ను ఊహించుకుంటున్నాడు. Executive officers ను అదుపులో పెట్టాలి. ఈ executive officers పోలీసువాళ్ళ కంటె bureaucrats, నిరంకుశులు, ఎవరయ్యా, మాట్లాడేది, దేవుడు నేను అనుకుంటున్నావా, నువ్వు అనుకుంటున్నావా అంటాడు. దేవుడు ఆయనేట! వెళ్ళిపొమ్మనండి అంటాడు, తన్నిపారేయమంటాడు. నేను ఏమిచేయను పొమ్మంటాడు, డబ్బు తినేస్తాడు. దేవుడి డబ్బు తిన్నవాడు పరాయి ప్రపంచంలో పాపం అనుభవిస్తాడు అంటాడు. నేనే పరాయి ప్రపంచమయితే నన్ను చేసేది ఎవడు అంటాడు. ఆ

విధంగా పోతూంటే దేవుడిమీద విశ్వాసం ఉండేవాడుకూడా మన ఇంటిలోనే దేవుడికి పెట్టుకుందామనుకుంటే sentiment ను మనం wound చేసినవారము అవుతాము. అంతా mass sentiment మీద ఆధారపడి ఉన్న విషయం నరసింహారావుగారు చెప్పినట్లు. కర్మ, దేవుడు సెంటిమెంటుమీద ఆధారపడిన విషయాలు. ఒకసారి ఏమి లేదు అనుకుంటే ఏమీలేదు. Common good fund ఒకటి తెస్తాము అన్నారు. మంచిది. దానిని దేనికి వాడతారనే సమస్య ఉన్నది. దేవాలయాలకు ధర్మాదాయ కార్యాలకు వాడాలి. ధర్మాదాయాలకు మొదలుపెట్టాలి. ధర్మాదాయాలంటే మొదట educational institutions వస్తాయి. దేవాలయాలు secondary. మనుష్యులలో haves have nots ఉన్నట్లే దేవుళ్లలో కూడ haves have nots ఉన్నారు. కొన్ని దేవాలయాలకు డబ్బు వస్తోంది, కొన్నిచోట్లరాదు. Prominence ఏమిటి అని చూడాలి. ఒక కాలంలో ఒక దేవాలయం ప్రముఖంగా ఉంటుంది. తరువాత worship లేకుండా ఉంటుంది. ఒక సెంటిమెంటుకు ఉపయోగించినట్లు అవుతుంది. ఒక సెంట్రల్ హెడ్‌క్వార్టర్సు పెట్టినట్లు అవుతుంది వాటికి common good fund వాడవచ్చును. ఏరియా కమిటీలు తీసివేయాలి, common good fund లో ఎక్కువపెట్టినా ఫరవాలేదని చెబుతున్నాను. ఒక భయం ఉన్నది. Principle మేము ఒప్పుకుంటాము; implementation మీకు అప్పగిస్తాము, Principle మేముచేస్తాము కనుక ఊళ్ళలోనికి పోయి implementation అధ్వాన్నంగా ఉన్నదంటే మీరేకదా చెప్పింది అంటారు. మేము రెండింటికి నడుమగా తన్నుకు చస్తున్నాము. కార్డల్ మార్క్సిజం అనే ఆయన చెప్పాడు – ఆదర్శాలు, ఆచరణకు మధ్య తగాదా వస్తే ఒకడు ఆదర్శాలలో కొట్టుకుపోతాడు; ఒకడు ఆచరణలో మిగిలి పోతాడు. మేము ఆదర్శాలలో కొట్టుకుపోతున్నాము. మీరు ఆచరణలో మిగిలిపో తున్నారు. మిగిలినవి అన్నీ చర్చ చేసినపుడు చూడవచ్చును. ఏరియా కమిటీలు ఒకేప్పుడు పెట్టాలని చెప్పాము. నేనుకూడా కమిటీలో ఉన్నాను విశ్వనాధంగారి కమిటీలో ఏరియా కమిటీలను ఎత్తివేయాలని అన్నాము. ప్రభుత్వం ఇచ్చిన నోట్ నావద్ద ఉన్నది. భగవంతరావుగారు ఉండగా ఇచ్చారు ఏరియా కమిటీలు ఎత్తివేయాలని కమిటీలో ఒప్పుకున్నారు. ఏరియా కమిటీలబదులు జిల్లా అడ్వయిజరీ కమిటీలుండాలని అన్నారు. అది నేను బలపరచడం లేదు. అడ్వయిజరీ కమిటీలలో ఎవరిని వేస్తారు? ఏ పార్టీవారిని వేసినా నాకు దిగులులేదు. వచ్చేవారు వీళ్ళ purpose serve చేయడానికి దబాయించి బెదిరించేవాళ్లే వస్తారు. అపోజిషన్‌లోని వారిని వేయకపోయినా అసలు purpose serve అయితే ఎవరైనా ఫరవాలేదు. అపోజిషన్ వారిని వేయకపోతే వేయలేదని మేము తిట్టక తప్పదు. అందులోనివారు abuse చేస్తే తిట్లు తినక తప్పదు. ఎందుకు వచ్చిన బాధలు ఇవన్నీ, bureaucracy చేసే పని ఏమో అనిపిస్తుంది. దేవుడిమీదకూడా bureaucracy వేస్తున్నారు. ఈ బిల్లులో హిందూ అనే పేరు తీసివేయాలి. Definition లో మీరే negate చేస్తున్నారు. Hindu means Sick, Parsi అన్నారు. సిక్కు దేవాలయాలకు ఎట్లా వర్తిస్తుంది. Charitable Endowments Act అంటే సరిపోతుంది. హిందూ అనక్కర లేదు. ఇతర institutions ఏమి చేస్తారనేది serious గా ఆలోచించాలి.

చాలా details బిల్లులో ఉన్నాయి. రామస్వామి అయ్యరుగారి రిపోర్టులో constitutional amendment కావలసివస్తుందని చెప్పారు. మఠాధిపతులున్నారు. మరం ఆస్తుల మీద వచ్చింది వారు తీసుకుంటున్నారు. ఉద్దేశం తను తినడానికికాదు, భక్తులకు ఉపయోగపరచడానికి కాని తాను నిధులు సంపాదించుకోడానికి కాదు. సన్యాసులకు దేవాలయ సంస్థలు అప్పగించినవి ఉన్నాయి. ఆ సన్యాసి చచ్చిపోతే ఆ సన్యాసి అన్నగారి కొడుకో ఎవరో ట్రస్టీగా వస్తున్నారు. ఆస్తికి మాత్రం వీళ్లు, అవస్థకు ఆయనానా? సన్యాసి అయినట్లయితే అతని ఆస్తితో బంధువులకు కాని వంశపారం పర్యంగా వారసులకు కాని వారసుల ఆస్తి ఇతనికి కాని సంబంధం లేకుండా చేయాలి. కొన్ని చోట్ల మరొక పొరపాటు జరిగింది సన్యాసికి ఆస్తి ఇస్తే దానిపై అప్పులు మిగిలితే వారసుల ఇంటికి పోయి డబ్బు వసూలు చేశారు. ఇటువంటివి రెండూ లేకుండా చేయవలసి ఉంది. Trust అనేది సన్యాసులకే ఇస్తాము. తక్కిన వారికి ఇవ్వము. సంసారులకు ఇస్తే మింగుతారని భయం. అన్నీ పరిత్యజించాడని ఆయనకు ఇస్తే ఆయన వెంట ఉన్నవారు చకారగుళ్లు కాజేసేవారున్నారు. దేవుడికి ఇచ్చిన property స్వంత ప్రాపర్టీ కాదు: సాముదాయికంగా ఉపయోగపడవలసిన property ప్రసాదం కానివ్వండి, పొలం కానివ్వండి, రూపాయాలు, బంగారు వస్తువులు, గుడలు ఏవైనా కానివ్వండి, దేవాదాయాలు, ధర్మాదాయాలు రెండూ ఒక్కటిగా అనుకోకూడదు ధర్మాదాయం అందరికి సంబంధించినది. దేవాదాయం ఒక sect కు సంబంధించినది. ఆ sect కు వద్దనడానికిలేదు. ఇచ్చిన వాడి సంగతి ఆలోచించాలి, వాని ఆత్మ సంతృప్తి సంగతి ఏమిటని ఆలోచించాలి, అందుకు ఆ property appropriate అయినదో లేదో ఆలోచించే structure ను ప్రభుత్వం తెస్తే నిజంగా చేసినట్లు అవుతుంది. లేకపోతే ఇది మరొక మతాలు తయారు చేసుకోడానికి ఉపయోగపడుతుంది, సంస్థానాలు, మఠాలు పోయాయి, సంస్థానాధీశులు వచ్చారు, తిరుపతి దేవస్థానానికి సంబంధించి ఇదివరకు [illegible] ఉంది. దానిని ఎత్తి పారేసి మొత్తం నామినేషన్లు చేస్తాం అన్నారు కాని [illegible] సభ్యులకు ఇవ్వాలని లేదు, వెనుక విశ్వనాథంగారు ఉన్నప్పుడు [illegible] వారికి ఒకటి ఇస్తామని definite గా చెప్పారు. బిల్లు పాస్ చేశారు. ఆ తర్వాత విశ్వనాథంగారు పదవి నుంచి పోయారు గనుక ఆయనతో [illegible] పోయింది. ప్రభుత్వం అమలు జరుపలేదు అసెంబ్లీలోకి వచ్చాము. అసెంబ్లీ [illegible] తీసుకోవాలంటే ఆయనను మెంబరుగా వేసి ఆయనచేత రిజిగ్నేషను యిప్పించి అసెంబ్లీ సీటు ఖాళీ చేసుకొని ఇరికించటం మొన్న జరిగింది, కె. యస్. నారాయణ గారిని non-member of the Assembly గా నామినేటు చేశారు. చంద్రమౌళి గారిని members of the Assembly గా నామినేటు చేశారు. ఆయన రాజీనామా యివ్వగానే member of the Assembly ఆయనచేత రాజీనామా యిప్పించి ఖాళీ వచ్చిన దానిలో non-member of the Assembly దానిలో పెట్టి [illegible] జగన్నాథరాజుగారిని non-member [illegible] ఇప్పుడు [illegible] ఎందుకని అక్కడ చేశారు నాన్ మెంబరూ లేదు. మెంబరూ లేదు. [illegible] సరిపోతుంది. దీనితో క్లాజు తీసివేశారు. న్యాయంగా representation [illegible]

మంచిది. జనానికి సౌకర్యం కలిగించడానికి బదులు మంత్రులు వెళ్ళితే దేవాలయాలలో మన వ్యవహారం జాస్తి అయిపోయింది. వచ్చిన భక్తులో "దేవుడు మన కొసమా లేక మంత్రులకోసమా అధికార్లకోసమా"అను కుంటున్నారు. సామాన్య భక్తులు ధర్మ ధర్శనం కోసం సాయంకాలంవరకు కాచుకొని ఉండవలసిందే దేవాలయాల పవిత్రతను maintain చేయడానికి ప్రయత్నం చేయక పోతే భక్తి భగ్నం అవుతుంది. దేవుని ఆస్తి ఉందని చెప్పినప్పుడు దేవుని ఆస్తిలో భక్తులకు కూడా అ వ కా శ ం కల్పించాలి. ఆ విధముగా అడ్మినిస్ట్రేషను నడిపితే ఆక్టుకి ఒక ప్రయోజనము ఉంటుంది. ఆక్టులో ఉన్న సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడానికి ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది ఈ బిల్లు first reading ను accept చేస్తున్నాను.

శ్రీ కల్లూరు సుబ్బారావు ( హిందూపూర్ ).— అధ్యక్షా, ధర్మాదాయ బిల్లును సర్వాంధ్రదేశానికి సమగ్రంగా ఏకాకీకరణతెచ్చినందుకు ప్రభుత్వాన్ని.అభినందిస్తున్నాను సర్వాంధ్రదేశములో అన్ని మూలల ఉండే దేవతల యొక్క ఆస్తిపాస్తులు అన్ని వావిలాల గోపాల కృష్ణయ్యగారు ఒక పట్టి తయారు చేయించి ప్రజలందరికి యివ్వ వలసినది అన్నారు. అది ఒకటి, రెండవది యిప్పుడు వారు చెప్పిన దానిలో జైనులు, బుద్ధులు చేరినారుగాని లింగాయతులు ఎందుకు చేరలేదని ప్రశ్నిస్తున్నాను ఈ దేశంలో మేము హిందువులము కామని ఒకసారి కోర్టులో వ్యాజ్యము తెచ్చినారు; మేము సాక్ష్యం యివ్వడం అప్పుడు జరిగింది. లింగాయతులు కూడా హిందువులేనని జడ్జిమెంటు ఉంది. ఇప్పటికైనా లింగాయత్ మరాఒన్నిటిని యిందులో చేరిస్తే తప్ప లేనిపోని కలతలు అవాంతరాలు జరుగుతవి లింగాయతులు చెప్పేది ఏ మంటే మేము చాతుర్వర్గములము, వర్ణాశ్రమ ధర్మములను నమ్మము కనుక హిందువులము కాము అంటారు. కాని వారి ఆచార వ్యవహారాలన్ని హిందువులవే, కాబట్టి లింగాయతులు అనే శబ్దాన్ని ఆక్టులో చేర్చితే తప్ప లేనిపోని అవాంతర పరిస్థితులు ఏర్పడుతవి. కనుక ఈ సవరణలో లింగాయతులు అనేటటువంటిది కూడా చేర్చాలి. బౌద్ధులు జైనులతోపాటు లింగాయతులను కూడా చేర్చవలె అని చెబుతూ విరమిస్తున్నాను

శ్రీ పి. రాజగోపాలనాయుడు:— అధ్యక్షా, శ్రీరామచంద్రుని కాలంలో కథ జరిగింది. ఒక కుక్కని ఒక భిక్షకుడు కొట్టాడు. శ్రీరామచంద్రుడు ఏమి శిక్షవేస్తాడో వని ఏమి శిక్షవేయాలో నేనే చెబుతానన్నది ఆ కుక్క. ఇంతకు ముందు ఆ కుక్క ఒక దేవాలయ ధర్మకర్తగా ఉండి. ఆ దేవాలయములో వచ్చినటువంటి ఆదాయము తిన్నాడు. అందువల్ల కుక్కగా జన్మించినాడు, అవస్థలు పడుతున్నాడు కనుక తనను కొట్టిన వానిని దేవాలయ ధర్మకర్తగాచేసి శిక్షనువిధించమన్నాది ధర్మ కర్తగా పెట్టి నట్లయితే తినకుండా ఉండడానికి వీలులేదని రామచంద్రుని కాలంలోనే ఉంది చాల కష్టమైన పరిస్థితి. ముందేమో రాజులు ఎవరైతే దానపరులుగా ఉండేవారో వారు తమకు ఉన్నటువంటి భక్తిని పురస్కరించుకొని తమకే కాక యితరులకు కూడా పూజించుకొనడానికి వీలుగా దేవాలయం కట్టారు. తిరుపతికి వెళ్ళితే శ్రీ కృష్ణదేవ రాయలు భార్యలతో దేవుని సేవిస్తున్నట్లుగా ద్వారం దగ్గర విగ్రహాలు నిల బెట్టి ఉన్నాయి. ఆ విధముగా చేయించారు. ఎందరో రాజులు. రామప్ప దేవాలయం వంటి గొప్పగొప్ప దేవాలయాలు అలా నిర్మించ బడ్డాయి. ధర్మకర్తలు వాటిని

సంరక్షించి భక్తులకు యాత్రికులకు సౌకర్యం చేస్తుండేవారు. కాని శ్రీరామచంద్రుని కాలంలోనే ఒక ధర్మకర్తృత్వ సంస్థ ఏర్పాటై దేవాదాయ సంస్థ ఏర్పాటై అందులో కొంత ఆదాయం వస్తుందన్నప్పుడు దానికి ఎవరైతే యాజమాన్యం వహిస్తున్నారో వారు తింటూరావడం, పరిపాటిగా వస్తున్నది. దాని గురించి ఆలోచించవలసిన అవసరముంది. అందువల్ల ఒక శాసనాన్ని యింతకుముందు చేసినది, దానికి improvement చేయడమే ఈ శాసనం ధ్యేయమని, దేవాలయాలకు ధర్మాదాయాలకు ఉన్న ఆస్తి పాస్తులను సంరక్షించడం మొదటి ధ్యేయం రెండవది ఆస్తులలో వస్తున్న ఆదాయమును జాగ్రత్త పరచడం. అంతేకాదు దేవాలయాల్లో కానుకలుగా వస్తున్న డబ్బును నగలను సంరక్షించ వలసిన బాధ్యత ఉంది. యాత్రికులకు సౌకర్యం కల్పించవలసివుంది. నాల్గవది హైందవ మతాన్ని ప్రచారం చేయవలసి ఉన్నది. ఈ నాలుగూ చేస్తేనే తప్ప లేకుంటే ప్రయోజనం లేదు. ఈ దృష్టితో ఈ చట్టం ఎంతవరకు ఈ నాలుగింటిని నెరవేరుస్తుందని చూసుకోవాలి. వివరాలు సెలెక్టు కమిటీలో పరిశీలించుకోవచ్చు. ఆ దృష్ట్యా ఎంతవరకు నెరవేరుతుందని ఆలోచించి నట్లయితే ఒక improvement యిందులో ఉంది. ఈ endowments, cha itable institutions యివన్నీ ఎక్కడెక్కడైతే ఉన్నాయో వాటిని రిజిష్టరు చేసుకోవాలనేది. ఇంతకుముందు Muslim Wakfs పరిపాలనకు సెంట్రల్ అక్టు ఉంది, కాని హిందూ దేవాదాయాలకు సెంట్రల్ అక్టు యింతవరకు లేదు. అందులోనే Mu lim Wakfs పరిపాలన రిజిస్టరు చేయాలి గెజిటు నోటిపై చేయాలని ఉంది అక్కడ ప్రభుత్వమే గజిటు నోటిపై చేయాలి ఇక్కడ వారు వారుగా రిజిష్టరు చేసుకోవాలని ఉంది దానిని చాల సూక్ష్మముగా పరిశీలన చేయాలి. వారు రిజిష్టరు చేసుకోవట్లయితే. రిజిస్టరు చేయించేటట్లు ప్రభుత్వం చూడాలని ఉన్నట్లు గుర్తు. పెద్ద పెద్ద దేవాలయ ఎండోమెంట్సు విషయంలో చేసుకోవచ్చు కాని ఒకవేళ రిజిష్టరు చేసుకోక పోతే ఏమిచేయాలనే ప్రశ్న solve చేయవలసిన అవసరముంది. శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు ఒక విషయం యిప్పుడే చెప్పినారు సన్యాసులకు యిప్పుడు ఆస్తులు వ్రాసి యిస్తున్నారు వారి పేరుతో అవన్నీ రిజిస్టరు చేసుకోవలసిన అవసరం ఉందా లేదా? క్రొత్తగా దేవాలయాలను నిర్మిస్తున్నారు కానుకలు స్వీకరిస్తున్నారు. అలాంటి దాన్ని దానికి ఎండోమెంటు లేకపోయినప్పటికీ ఆదాయం వస్తుంది. దానికి కొంత ఆస్తి లేకపోవచ్చు. ఒక చిన్న దేవాలయం కట్టడం. వస్తున్నటువంటి కానుక అన్నీ తీసుకోవడం, దానికి లెక్కలు లేకపోవడం, వాటిని రిజిష్టరు చేసుకోవలసిన అవసరం ఉందా లేదా అన్న విషయం కూడా ఆలోచించుకోవాలి. ఆ విధముగా beginning is good, ఆ విధముగా రిజిష్టరుచేసుకొని తీరాలనే విషయం చాలా మంచిది. దేశంలో ఉన్నటువంటి పంచరత్నాలు అన్నారు వావిలాల వారు. ఆ పంచరత్నాల ఆస్తులు దీని క్రిందికి రావాలన్నది మాత్రం చాల చక్కని యింప్రూవ్‌మెంట్ అని చెప్పవలసి ఉన్నది. అయితే ఆస్తిపాస్తులు సంరక్షించడానికి వీలుంది. రెండు రకాలుగా యిందులో ఉంది, Encroachments అన్నీ కూడా తీసివేయాలని యిందులో ఉంది. ఆ శిక్షను కూడా చాలా జాగ్రత్తగా ఆలోచించు కోవాలి. Encroachment అనేది బాగా నిర్వచనం చేయాలి. ఈనాడు [illegible]

హెరిడిటరి ట్రస్టీలుగా వున్నారో వారి చేతిలో దేవాలయభూములేగాక మిగిలిన ఆస్తులుకూడా వున్నాయి. ఎకరాలన్నీ వారే అనుభవిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో మొగిలి దేవాలయం వుంది. సుమారు 5, 6 సంవత్సరములక్రింద ఎన్‌డోమెంట్ కమీషనర్ దానిని తీసికోటానికి ప్రయత్నంచేసినా వీలులేకుండా పోయింది. అలాగే మొలకల దేవాలయం వుంది. ఆ దేవాలయం ఆస్థిపాస్తులన్నీ ట్రస్టీస్‌చేతుల్లో వున్నాయి. ఆలాగే ముదికొండ దేవాలయంకూడా వాటి ఆదాయం ఏఉఅవుతున్నదో తెలియదు. ఆదంతా హెరిడిటరి ట్రస్టీలే అనుభవిస్తున్నారు ఇక, సర్వీస్ ఇనాములు వున్నాయి. 56 లో సర్వీస్ ఇనాములు రిస్యూమ్ చేయవచ్చు, రైత్వారీపట్టాలు ఇవ్వవచ్చునన్నారు రైత్వారీపట్టాలు ఇచ్చినప్పటికీ సర్వీసు చేసేటంతవరకే హక్కు వుండాలని చెప్పారు అది సంతోషించవలసిన విషయం అందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇక, వాటికి వస్తున్న కానుకల విషయంలో ఎలా జాగ్రత్తపడాలవేవిషయం చూస్తే తిరుపతిలోకూడ కొన్ని చిక్కులు వస్తున్నాయి. ఇక చిన్న దేవాలయాలసంగతి చెప్పనక్కరలేదు. తిరుపతిలో హుండి వుంది. అందులోని కలెక్షన్ లెక్కపెట్టటానికి కమిటీ వేశారు. కాని ఆ కమిటీలో దూరంగా వున్నవారిని వేయటంవల్ల వారు రావటానికి వీలులేకుండాపోతున్నది నగలు, నాణ్యాలు, ముత్యాలు ఏమౌతున్నాయో తెలియని పరిస్థితి ఏర్పడుతున్నదని చిత్తూరుజిల్లాలో సందేహాస్పదంగా వుంది. అందువల్ల అవి లెక్కపెట్టేటప్పుడు కమిటీ వేసి సూపర్‌వైజ్ చేయటానికి మిషినరీ ఏర్పాటుచేసినా అక్కడ వుండేవారిని వేస్తే చాలా బాగుంటుంది. చిన్న దేవాలయాలలోకూడ వస్తున్న కానుకలు మొదలైనవాటిని చూడటానికి మిషినరీని ప్రొవైడ్ చేస్తే బాగుంటుంది.

ఇక, యాత్రికులకు సౌకర్యం కల్గించాలంటున్నారు. తిరుపతి కొండపై కాటేజెస్ కట్టారు. కట్టకూడదని నేను అనను కాని దూరంగా కడితే బాగుండేది. అక్కడికి వెళ్ళేవారికి ఏడుకొండలు, మోకాలి మెట్లు నడిచి ఎక్కితే సంతృప్తిగా వుంటుంది. ఈవాడు బస్సులు వెడుతున్నాయి. తిరుపతి విలాసకేంద్రంగా తయారవుతున్నది. మాంసభక్షణము, ఇంకా చెప్పరానివి ఎన్నో జరుగుతున్నాయి. దేవాలయం చుట్టు ప్రక్కల ఇండ్లు కట్టుకోటానికి, shops పెట్టుకోటానికి వీలులేదన్నారు. బాగానేవుంది. దేవాలయం చుట్టూ ప్రకృతిదృశ్యం సుప్రభాతం శ్లోకాలలో వర్ణించి వుంది. బాల కృష్ణయ్యను చెప్పమంటే చక్కగా చెబుతాడు అక్కడ వృక్షాలు వున్నాయి, పూలు పరిమళిస్తూవుంటాయని సుప్రభాతంలో వర్ణించబడివుంది. ఈనాడు తిరుపతిలోవున్న పరిస్థితి చూస్తే ఆ శ్లోకాన్ని తొలగించవలసివుంటుంది. యాత్రికులకు సౌకర్యాలు కలుగచేయాలనే ఉద్దేశం బాగానేవుందికాని దేవాలయం చుట్టూ చేయరాని పనులు చేయటానికి వీలుగా కాటేజెస్ కట్టి విలాస కేంద్రాలుగా చేయకూడదని మనవిచేస్తున్నాను. సింహాచలంలోకూడా కాటేజెస్ కట్టాలనే ప్రపోజల్ వున్నట్లు విన్నాను. అక్కడ యివా క్రింద కావలసినంత స్థలం వుంది కనుక క్రింద కట్టాలికాని దేవునిచుట్టూ అటువంటి ప్రయత్నం చేయకూడదని కోరుతున్నాను. వెళ్ళే యాత్రికులకు సౌకర్యాలు చాలటంలేదు. దేవునికి డబ్బు వస్తేంటే ముందు భక్తులకు ఖర్చుపెట్టాలి. మతానికి ఖర్చుపెట్టాలి. ఈ చట్టంలో తిరుపతి విశ్వవిద్యాలయానికి సంవత్సరానికి 2½ లక్షలు

ఇవ్వాలని వుంది విద్యాభివృద్ధికి నేను వ్యతిరేకిని కానుకాని ఇది పెర్క్యులర్ స్టేటు. ఏ పాఠశాలలోకాని, ఏ విశ్వవిద్యాలయాలలోకాని మతబోధ చేయటానికి వీలులేదు. హిందూమతంకూడా తిరుపతిదేవునికి హిందువులు డబ్బు ఇస్తున్నారు. మరి తిరుపతి యూనివర్శిటీలో అన్ని మతాలవారూ చదవటానికి వీలుకలిగించి, హిందూ మతం బోధించటానికి వీలులేకపోయినా 2½ లక్షల రూపాయలు తిరుపతి దేవస్థానం నుండి ఇవ్వటం మంచిదా, అలా యాక్టులో పెట్టటం మంచిదా అని అడుగుతున్నాను. హార్సిలి హిల్స్‌లో పబ్లిక్ స్కూలుపెట్టారు అక్కడ 40, 50 మంది విద్యార్థులు వున్నారు. దానికి కొన్ని లక్షలు ఖర్చుపెట్టారు. చదువుకొనేవారంతా డబ్బున్నవారి బిడ్డలే. 150 రూపాయలు ఖర్చుపెడితేకాని అక్కడ చదువుకోటానికి వీలులేదు. తిరుపతి దేవాలయానికి సంబంధించిన డబ్బును, హిందువులు ఇచ్చిన డబ్బును ఎడ్యుకేషన్‌కు ఎందుకు ఖర్చుపెడుతున్నారు ? ప్రభుత్వంమీదవున్న బర్డెన్‌ను తగ్గించుకోటానికి ఇటువంటి ప్రపోజల్ పెట్టారా ? దేవాలయాలకు ఎంతో డబ్బువస్తుంటే అదంతా డైవర్ట్‌చేసి ఇవాళ ఎడ్యుకేషన్ అని, రేపు ప్రాజెక్టు అని ఖర్చుచేస్తామా ? భక్తులు మెటీరియల్ బెనిఫిట్, మెటీరియల్ ఎడ్వాన్టేజ్, మెటీరియల్ ప్రాస్పెరిటీకోసంకాదు డబ్బు ఇచ్చింది వారు మతోద్ధరణకోసం కానుకలు సమర్పిస్తున్నారు. దైవభక్తిని ప్రచారం చేయటానికి ఇస్తున్నారు కనుక ప్రభుత్వం ఆ డబ్బును ఎడ్యుకేషన్ మొదలైనవాటికి ఖర్చుపెట్టకూడదు. కనుక ఆ 2½ లక్షలు ఇవ్వకూడదు. పబ్లిక్ స్కూలును రద్దుచేయాలని నేను చెప్పటంలేదుకాని దానిని ప్రభుత్వమే టేకప్‌చేయాలని కోరుతున్నాను

ఇక, ఈ వేదాలను చదవాలంటే ఇంగ్లీషులో వ్రాసిన గ్రంథాలనే చదవాల్సి వస్తోంది భగవద్గీతకు తిలక్ మొదలైనవారు చేసిన వ్యాఖ్యానాలు చదవాలంటే చిక్కుగా వుంది ఇంగ్లీషులో చదువుకోవలసివస్తున్నది శంకరాచార్యులుగారు వ్రాసిన సిద్ధాంతాలకు, బ్రహ్మసూత్రాలకు వ్యాఖ్యానము చదువుకోవాలంటే ఇంగ్లీషులోనే చదువుకోవలసివస్తుంది. ఉపనిషత్తులు చదువుకోవాలంటే ఇంగ్లీషువారు వ్రాసిన వాటినే చదువుకోవలసివస్తుంది. కాని తెలుగులో గ్రంథాలు చాలా తక్కువ. మన మతానికి సంబంధించిన గ్రంథాలు. నైనారులు—గొప్పవారు prop''ets లో ఆల్వార్లు మొదలైనవారున్నారు, వారి చరిత్రలు-తెలియవు. హైందవమతానికి సంబంధించి ఎవరెవరు ఏమి చేశారు ? వీరబసవుడు ఎవరు ? ఏమి చేశారు ? వీటికి సంబంధించిన చరిత్ర లేదు. అలాంటి చరిత్రలు అచ్చువేయడానికి ఖర్చుపెట్టాలిగాని వారు దానికి ఖర్చుపెట్టకూడదని మనవిచేస్తున్నాను. పర్కైన్‌పెన్స్‌లా అనేది అక్కడ ope a'e అయ్యేట్టువుంది. ఉద్యోగాలు పెంచుకోవడమే పరమావధిగా వుంటుంది. ఏ చట్టాలు తెచ్చినా కొన్ని ఉద్యోగాలు పెరుగవలసిందే. Evaluation Committee వచ్చినా ఉద్యోగాలు పెరుగవలసిందే. ఈమధ్య పంచాయతీరాజ్ Evaluation Committee వస్తే పంచాయతీలకు సంబంధించి చాలా అభివృద్ధి కాబోతుంది, యీ విధంగాచేస్తే బాగుంటుందని అనుకున్నాముకాని పంచాయతీ ఆఫీసర్సును ఎంతమందిని పెంచారు ? డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్సును ఎంతమందిని పెంచారు ? అందులో వుంది. అక్కడకూడా Joint Commissioner ను వేయాలని-ఈ పద్ధతిలోపోతుంది -

ముఖ్యమైనటువంటి scheme కమీషనరు అనే ఆయన ఒకరు వున్నారు డిప్యూటీ కమీషనర్సు–అసిస్టెంటు కమీషనర్సు వున్నారు. ఆ scheme లో Joint Commissioner ను తీసివేసినట్లయితే యీ బిల్లు ఉత్తమంగా వుంటుంది ఎందువల్లనంటే వారి qualifications హెచ్చుచేశారు. High Court Lawyers ఉండాలన్నారు. హెచ్చుగా High Court లో practice చేసినవారుండాలన్నారు Law degrees వుంటేనే Assistant Commissioner గా వుండడానికి వీలుందన్నారు Law-Graduate అయితేనే అర్హత వుందన్నారు చాల చక్కగా వుంది డిపార్టుమెంటు నుండి వచ్చినవారినికూడా తీసుకోవాలన్నారు అలాంటప్పుడు Joint Commissioner అనే ఆయనను పెట్టడము, powers నిర్వచిస్తామనడము, అర్థముకావడంలేదు Area Committees తీసివేస్తున్నామని అన్నారు వాటిని తీసివేయడానికి మంత్రిగారు చెప్పిన సమాధానము చాలదు. Area Committees వల్ల పెద్ద నష్టము ఏమివుంది? ఉద్యోగస్తుల Area Committees ఒకదానికొకటి check గా వుంటుంది Statutory powers కూడా Area Committees కి యిచ్చారు ఆ Area Committees ను appoint చేసేది ఎవరు? ప్రభుత్వమే తమకు సంబంధించినటువారిని ఎందుకు appoint చేశారని మేము అడగాలికాని ప్రభుత్వమే తమకు సంబంధించినవారిని, పని చేయగలరని, మంచివారని ఏర్పాటుచేసి వారే సక్రమంగా నడపడములేదని తీసివేయడ మెందుకు? మీరు పెట్టినవారే మీరు వేస్తున్న కార్యక్రమాలకు విరుద్ధంగాపోతున్నారని తెలిసిపోయింది. అందువల్ల మీరు అడ్డువస్తున్నారు–అది మంచిదికాదు. మేము గాని స్వతంత్రపార్టీని, కమ్యూనిస్టుపార్టీని యిందులో పెట్టాలని బాగా ఆందోళనచేసినట్లయితే అప్పుడు యీ Area Committees ను వద్దనవచ్చు కాని మీరే nominate చేసే అధికారము మీ చేతులలో పెట్టుకున్నప్పుడు వాటిని రద్దుచేయకుండా వుండాలని కోరుతున్నాను

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు).—అధ్యక్షా! దేవస్థానము బిల్లుకు సంబంధించి కొన్ని అభిప్రాయలను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను దేవస్థానాల తాలూకు డబ్బు సద్వినియోగము చేయడానికి ప్రభుత్వము ఎన్నో విధాలకృషి చేస్తున్నది. చాలా సంతోషము కాని పేదవాడికి యీ దేవస్థానము డబ్బు ఏమి ఖర్చు అవడము లేదని మీద్వారా తెలియజేస్తున్నాను. తిరుపతి దేవస్థానమువుంది ఆ దేవస్థానమునకు లక్షలు, కోట్లరూపాయలు వస్తున్నాయి తిరుపతి అంటే కలియుగదేవుడు ప్రతి ఇంట, ప్రతివాడి హృదయములో ఆ పరమేశ్వరుడు వున్నాడు అలాంటి దేవస్థానమునకు వచ్చినటువంటి లక్షల రూపాయలు లక్షాధికారుల బిడ్డలకు వినియోగము అవుతుంది. రాజగోపాలనాయుడు గారు–చెప్పినట్లు హిందూమత ప్రచారానికి వినియోగపడాలి. ఒక క్రిస్టియన్ దొర మళయాళపు దేశమునుండి వచ్చి ఒక తాలూకాను కబళించి వారి hostel పెట్టి వారి మతాన్ని బోధిస్తున్నాడు. హిందువు లందరిని క్రిస్టియన్సుగా మార్చివేస్తున్నాడు. నేను ఒక వారము రోజులు అక్కడ ఉన్నాను. ఆ దేముడితో. నా కష్టసుఖాలు చెప్పుకోడానికి అక్కడికి లక్షల జనము వస్తున్నారు. వారికి వుండడానికి వసతులులేవు రోజుకు వేలు లక్షలు రూపాయలు వస్తున్నాయి. అక్కడ భోజనము 12 అణాలు–సంతోషము–రాష్ట్రంలో ఎక్కడైనా

1-4-0 కాని ఆభోజనము చేసేగది చూస్తే సామాన్యంగా జంతువులుండవు 20 మంది భోజనము చేయాలి లక్షలకొలది జనము వస్తున్నారు, దేవస్థానము కొత్త ఛైర్మన్‌గారికి యీ విషయాలు తెలుపుతూ ఉత్తరము వ్రాశాను. అన్ని సదుపాటు చేస్తామని వారు letter వ్రాశారు. చాలా సంతోషము. దేవుడి తాలూకు డబ్బును సద్వినియోగము చేయాలంటే అన్నముపెట్టాలి అది గొప్పతనము. Open secret గా లక్షలు వేలు పెద్ద చొక్కాలవాడి జేబులో పెడుతారు. అదేమి పుణ్యము ఒక పేద వాడికి అన్నముపెడితే బాగుంటుంది అది ప్రభుత్వము డబ్బుకాదు ప్రజలమంది వెంకటేశ్వరస్వామికి వచ్చిన డబ్బు దేవస్థానము పెట్టెలు నిండుతున్నాయి. మూడు సార్లు పెట్టెలు నింపుతారు ప్రజలకు అన్నము పెట్టడానికి లేదు 20 వేలు, 30 వేలు ఖర్చు పెట్టి విశాలమైనటువంటి భవనాలు కడుతున్నారు గున్నయ్య అవి మరెవరో అవి బోర్డుకూడా వున్నాయి. రోజుకు రూ 16.00 ల D A. తీసుకునేటటువంటి పెద్దవాడికి తప్ప సామాన్య జనము, 2, 3 టిక్కట్లు కొనుక్కొని ఆ ఇంటిలో ఉండగలడా? అలాంటప్పుడు యీ డబ్బుతో సత్రాలు కట్టించి ప్రజానీకానికి అన్నము సౌకర్యము ఏర్పరచాలి నీటి సప్లయికని రిజర్వాయరు కట్టడానికి 14 లక్షలు అన్నారు. ఆ రిజర్వాయరు మూడు లక్షలకంటే ఎక్కువ ఖర్చుకాదు. Contractors, మరి ఆ వ్యాపారము ఎవరిదో తెలియదు నేను చూశాను ఆ రిజర్వాయరును నీరు కొరకు 'క్యూ' లో వెళ్ళాను. M. L. A. ను అంటే ముందుగా త్రోవయిచ్చేవారేమోగాని 'క్యూ లో వెళ్లేసరికి రెండు గంటలు పట్టింది. దానిగురించి వ్రాస్తే పాపము ఆ Executive Officer చాలా మంచివారు. అక్కడున్నటువంటి రెండు కూజాలు వెంటనేపెట్టించారు. మూడు రోజులు 'క్యూ' లో వెళ్లకుండా నీరు సప్లయి అయింది దీనికిగాను రూ. 10.00 ల జీతము యిచ్చినట్లు అర్థము అయింది. నేను వెళ్లినప్పుడు అలా చేశారు. మరి యిప్పుడున్నదో లేదో తెలియదు-అసెంబ్లీలో అల్లరిపెడుతారనేమో. కాబట్టి దయచేసి సాక్షాత్తు పరమేశ్వరుడు యిచ్చిన డబ్బును హిందూమత ప్రచారానికి ...... ..

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—కె. ఎస్. నారాయణగారు ఏమో అంటున్నారు.

శ్రీ కే. యస్. నారాయణ (సికింద్రాబాద్):—తిరుపతిలో Water-coolers పెట్టడానికి ఏర్పాటు జరుగుతోంది.

శ్రీ పి. గున్నయ్య —ఆ కమిటీ మెంబరు నాకంటే ఒక గంట వెనుకవచ్చారు. కాని దర్శనము ముందేచేశారు నేను తరువాతచేశాను. వారుచూసి అమ్మో! M.L.A. గారంటే, అక్కడున్నటువంటి ఆఫీసరు ముందుకు రమ్మన్నారు. సాక్షాత్తు పరమేశ్వరు డనుకోండి. వారిని అడగండి ఇలాంటి అన్యాయము పెద్ద ఏమిటి, చిన్న ఏమిటి? దేవుడి దగ్గర? ప్రపంచదేవుడు దేవుడిదగ్గర హక్కులు Committee Members కే వుండాలా? ఆ విషయము నోటుచేసుకొని చూడాలని ప్రార్థిస్తున్నాను Public కు భోజన సౌకర్యము విషయము చూడండి ఎక్కడనుండో కుండలు, పాత్రలు పట్టుకుని వచ్చి వంటచేసుకోవాలంటే కష్టము. పదిమంది అయ్యర్లు వున్నారు. మద్రాసు నుండి వంటచేయడానికి చాలా సులువుగా వస్తున్నారు. దేవుడిసొమ్ము,

కొన్నికోట్లు వుండికదా, 12 అణాల బదులు అర్ధరూపాయి చేయండి. భోజనము పెడితే పుణ్యము చేసినవారమవుతాము. మదరాసు అయ్యర్లు hotel వుంది భోజనము రూ 3 00లు, నాలాటివాడు తప్పితే సామాన్యుడు తినగలడా? దేవస్థానము Hotel ను బాగుచెయించుమని నాప్రార్ధన public కొరకు పెద్ద పెద్ద సత్రాలు స్వల్ప ఖరీదుతో- ఇంకా డబ్బు లేకపోతే చిన్న చిన్న పెంకుటిల్లు-కట్టండి. సిమెంటు మేడలు గాకుండా యిలాంటి సౌకర్యం చేయండి. ఇక బస్సులలోనా చార్జీ 1 30 పైసలు-లగేజికి పౌనుకు పైసా అన్నారు. కాని నా బెడ్డింగుకు రూ 1.90 వసూలుచేశారు నాకు రూ 1 30 వసూలుచేశారు నాకంటే, నాబెడ్డింగుకే ఎక్కువ చార్జిచేశారు. లగేజీ టిక్కెటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి produce చేశాను. కూలి పనిచేసుకునే మనిషి యీ లగేజి చార్జి యివ్వడంకష్టం. నాకు రూ. 16 లు వస్తుంది కాబట్టి సరిపోతుంది. ధర్మ దర్శనం మాదిరిగానే లగేజి కూడా చార్జిలేకుండా తీసువెళ్తునట్లు చేయాలని ప్రార్థిస్తున్నాను. కారులమీద వెళ్లినవారికి ముందు దర్శనం అవుతున్నది. దీనిని అరికట్టాలి అని మనవిచేస్తున్నాను మంత్రయినాసరే, మహారాజయినాసరే దేవుడి దగ్గర ఒకటే వారు క్యూలో నిలబడి దర్శనంచేసుకోవాలి. తరువాత, influence వున్నవారికె అక్కడ యిండ్లు దొరుకుతున్నవి లేకపోతేలేదు హిందు మత ప్రచారానికి కూడా స్వామివారి డబ్బు వుపయోగించాలని కోరుతున్నాను భర్త చని పోయిన స్త్రీలు, భార్యలుపోయిన పురుషులు, స్వామి భక్తులుగావుంటే పరమమోక్షం వస్తుందనుకునే వారుంటారు. వారికి ప్రత్యేకంగా కొండమీద అనాథశరణాలయం కట్టించమని మనవి రెండవ తిరుపతి అని పిలువబడుతున్న సింహాచలం దగ్గరసత్రములు లేక, ప్రజలు రోడ్లమీద, మరియు సముద్రపు ఒడ్డున పడుకుంటున్నారు వారికి సదుపాయములు చేయమని మనవి. హరిజనులకు ఆలయ ప్రవేశం లేకుండావుంది. అందరికీ దేవాలయములలో ప్రవేశంవున్నదని, జాతిభేదం లేదని, అడ్డగించిన పూజారిని అరెస్టుచేస్తామని ప్రతి దేవాలయంలోను ఒక బోర్డు పెట్టించమని మనవిచేస్తున్నాను. Area Committees తీసివేయడం న్యాయంకాదు జిల్లాల్లో కమిషనరు I A S officer కన్నా, మంత్రిగారికన్నా అధికారం చలాయిస్తున్నారు వాళ్లను చూడడానికైనా open secret area కమిటీలు తప్పకుండా ఉండాలి. తిరుపతి దేవస్థానం బోర్డులో హరిజనులకు రెండు స్థానములుండాలి. అవయిన అడగనివాళ్ళకు కాకుండా నాలాంటి అడిగినవాళ్లకు యివ్వమనిప్రార్థన. పూజ్యులు బ్రహ్మానందరెడ్డిగారికి, మా పార్టీ Chief whip అయిన సుబ్బరాజుగారికి, నాకీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పించుచున్నాను.

శ్రీ కె. గోవిందరావు.—అధ్యక్షా, ఏదైతే పవిత్రమైన నైతిక ప్రమాణాన్ని పునరుద్ధరించె పవిత్రమైన ఆలయాలుగా, కేంద్రాలుగా భావించబడుతున్నదో, అచ్చట అనేక రకాలైన అవినీతి, అరాచకాలు, మనకు పూర్వం చట్టం వున్నప్పటికి, తాండవ మాడుతున్న విషయం సభ్యులందరికి తెలిసినదే. కొన్ని exc ptional cases లేవని నేనను. కాని యెక్కువ స్థలములలో దేవాలయ ప్రాంగణాలలో, cottages లో, గర్భగుడులలో, accounts లో, దేవాలయాలకు సంబంధించిన ఆస్తులలో అనేక రకాలైన అవినీతి జరుగుతున్న విషయం మనకు తెలిసినదే. మనకు చట్టం ఏలాంటిది

వుండాలి, మద్రాసు చట్టం వుండాలని, యీ రకమైన ఆంధ్ర ప్రదేశ్‌కు ఎందుకు వర్తించదు అనే ప్రశ్న మనకు వస్తుంది మన దేవాలయాల నన్నింటినికూడా Hindu Religious Endowments Act, యొక్క purview క్రిందకు తీసుకువచ్చి, దానిని క్రమబద్ధం చేయాలనేది Act నిర్దేశిస్తున్నది ఆచరణలో మాత్రం అనేక మంచి ఆదాయం వస్తున్న దేవాలయాలు పలుకుబడి కల్గినవాళ్ళు, బలవంతుల చేతులలో వుండడంవలన Endowment Act purview క్రిందకురాకుండా తప్పించుకునే ఘటనలు అనేకం వున్నాయి పూర్వం act లో అన్ని దేవాలయాలు register కావాలని చెప్పారు Registration చేసినంత మాత్రాన సరిపోదు. Act ప్రకారంగా ఒక scheme తయారుచేసి దాని ప్రకారంగా, అన్ని దేవాలయాలు ఆ scheme క్రిందకు తీసుకురావాలి కాని ఆచరణలో మాత్రం సంవత్సరాలు తరబడి ఆ scheme క్రిందకు రాకుండా subject కాకుండా, records handover చేయకుండా property handover చేయకుండా వున్నవి అనేకం నాకు తెలుసు. ఈ రోజు Act వున్నంత మాత్రాన సరిపోదు. దానికి కావలసిన machinery లేకపోతే యిదంత ప్రయోజనకారి కాదని మనవి చేస్తున్నాను. మా ప్రాంతంలో 7, 10 సం||ల నుంచి యీ scheme క్రిందకు రాని దేవాలయాలు వున్నవి ప్రతి level లోను, వీలైనంతవరకు ఆలస్యం చేయడం, officers ను కట్టుకుని ఆలస్యం చేయడం, యెప్పుడైనా నోటిఫికేషన్ తీసుకోడానికి వచ్చినా, చివరకు కోర్టుకు తీసుకువచ్చిన ఆర్డర్లనుకూడా, క్రింద మీదపడి ఆ దేవాలయాలు ఈ Act యొక్క purview క్రిందకు రాకుండా maintain చేస్తున్నారు. ఇలాంటివి అనేక ఘటనలున్నాయి. మనం చేసినటువంటి చట్టము, provisions తప్పనిసరిగా అమలు జరపడానికి కావలసిన సిబ్బంది, వాళ్ళమీద తగిన check up లేకపోతే ఇది కొన్ని సంవత్సరాలు పడుతుందని, అందులో అనుమానం లేదని మనవి చేస్తున్నాను. Hereditary trustees ను suspend చేయవచ్చు, dismiss చేయవచ్చునని యీ కొత్త Act లో పెట్టారు. తప్పులు చేస్తే చర్య తీసుకోవచ్చునని పాత Act లో కూడా వుంది వాళ్ళు తీవ్రమైన చర్యలు చేసినప్పుడు యింతవరకు యెంతమందిని dismiss చేసారని అడుగుతున్నాను. నామమాత్రంగా వుంటే వుండవచ్చునేగాని మొత్తంమీద యెక్కువ కేసుల్లో వాళ్ల క్రింద level లో షరీకై యీ hereditary trustees, ఆస్తినంతా దిగమింగుతుంటే helplessness గా చూస్తూండవలసిన పరిస్థితి వున్నదని నేను వేరుగా చెప్పవలసిన పనిలేదు. మనం క్రొత్తగా Act పెట్టి area committees తీసివేయడమనో, joint commissions ను ఏర్పాటు చేయడమనో కొన్ని మార్పులు చేసినప్పటికి దీన్ని సక్రమంగా అమలు జరుపకపోయినట్లయితే మనం ఎన్ని provisions క్రొత్తగా పెట్టుకొన్నప్పటికి ఆంధ్ర తెలంగాణా Acts కలిపినప్పటికిన్ని ఆచరణలో మాత్రం లాభం లేదనిచెప్పి నేను మనవి చేస్తున్నాను. యికపోతే తిరుపతి తిరుమల దేవస్థానానికి ప్రత్యేకమయినటువంటి ఒక clause పెట్టి దాన్ని వేరుగా deal చేశారు. కాని సింహాచలంవంటి దేవస్థానాలకుకూడ ప్రతి సంవత్సరం ఆదాయం పెరుగుతూనే వుంది. సింహాచలం దేవస్థానంకూడా తిరుపతి దేవస్థానం చేస్తున్న కార్యక్రమాలే చేస్తున్నది. ఇటువంటి విపరీతంగా ఆదాయం వస్తున్నటువంటి వాటిని private దేవస్థానాల క్రింద ఎవరో

పలుకుబడిగలవారు వున్నారనో మరో కారణంవల్లనో వీటిని Act క్రింద తీసుకురాక పోవడం సవ్యంకాదు ఇటువంటి ముఖ్యమైనటువంటి పెద్ద ఆదాయం వస్తున్నటువంటి వాటిని ప్రయివేటువ్యక్తుల చేతులలో వుంచడం సవ్యంకాదని మనవి చేస్తున్నాను Act లో engineering staff అనేటటువంటిది ఒకటి పెట్టాలని వ్రాశారు అది మంచిదే చాలా అవసరంకూడా అయితే ఇంజనీరింగ్ స్టాఫ్‌ను వేసేటప్పుడు ఎక్కడ అవుసరం అని మాకు తోస్తే అక్కడ వేస్తామంటే అది మంచిది కాదు దాన్ని ఒక సరియైన పద్ధతిలో ముఖ్యమైనటువంటి రెండు జిల్లాలకు ఒక Executive Engineer నో ఒక Assistant Engineer నో వేసి దేవస్థానాల construction లో లక్షలకు లక్షలు కైంకర్యము అవుతున్నవాటిని అరికట్టడానికి ఈ engineering staff ను వేసి check up, super check పెడితే తప్ప లేకపోతే ఈ డబ్బు అంతా దుర్వినియోగం అయిపోతుంది. ఇక దేవస్థానాల ఆస్తుల క్రింద మన మిత్రులు చెప్పినట్లుగా heriditary trustees యేకొద్దిభాగమో తీసికొచ్చిదేవస్థానాలక్రింద ఖర్చుపెట్టి మిగిలింది అంతా తమ స్వంత ఆస్తులక్రింద వినియోగించుకోవడం జరుగుతోంది వీటికి సంబంధించినంతవరకు encroachment చేసినవాళ్ళగురించి Clauses 86, 87, 88 లలో పెట్టారు. ఈ సందర్భంలో నేను చెప్పేది ఏమిటి అంటే ఈ heriditary trustees వాళ్లు చేస్తున్నటువంటి ఆరాజకాలన్నీ తగ్గించి వారిపై action తీసికొని వాటిని స్వాధీనపరుచుకోవాలంటేను రైతులు సేద్యం చేస్తున్నటువంటి చోట ఏమి ఏమి చేయాలి అనే సమస్యలనుగురించి ఈ క్రొత్త act లోకూడా సరిగ్గా చెప్పలేదు. నిజానికి ఈ దేవస్థానాలలో సేద్యం చేస్తున్నటువంటి రైతులు రెండు విధాలుగా వున్నారు ఈ ధనిక భూస్వాములు సాగు చేస్తున్నటువంటి దేవస్థానాలు కొన్ని పేద రైతులు సాగు చేసుకుంటూ జాగ్రత్తగా శిస్తులు చెల్లించేటటువంటివి కొన్ని ఎక్కడ అయితే ఈ ధనిక భూస్వాములు పెద్ద రైతులు సేద్యం చేస్తున్నటువంటి లేక 100 సంవత్సరాలు lease లవండి లేక lease లేకుండా సేద్యం చేస్తున్నటువంటి దేవస్థానం ఆస్తులు వున్నాయో అక్కడ శిస్తులు చాలా తక్కువ ఈ తక్కువగావున్న శిస్తులైనా సరిగ్గా చెల్లించకుండా ఎగవేసి మొత్తం అంతా కైంకర్య చేస్తున్న విషయం నాకు తెలుసు. ఉదాహరణకు మా ప్రాంతాలలో మాడుగుల అని కొన్నికొన్ని చిన్నచిన్న దేవస్థానాలు వున్నాయి. అక్కడ trustee లుగా వున్నటువంటివారు powerful people కాదు కాని అక్కడ వున్నటువంటి కౌలుదార్లు చాలా బలవంతులు కావడం వల్ల శిస్తులు సరిగ్గాచెల్లించకపోవడంవల్ల ఆ దేవస్థానానికి దమ్మిడి ఆదాయం లేకపోవడం వల్ల దానిమీద వాళ్ళు కేసులు పెట్టడానికి కావలసినటువంటి ఆర్థిక సహాయం Endowments Department వారు చేయకపోవడంవల్ల జరిగింది ఏమిటి అంటే ఒక్క దమ్మిడి ఆస్తికూడా దేవస్థానానికి లేకపోవడం చివరికి అర్చకులకుకూడా జీతాలు లేకపోవడం Department వారుకూడా యే యితర దేవస్థానంనుంచి తగినంత సహాయం యివ్వకపోవడంవల్ల అర్చకులు చివరికి దేవాలయాలుకూడా మూతపెట్టి కొంతమంది గ్రామాంతరం వెళ్ళిపోయిన సంగతి నాకు తెలుసు. ధనిక భూస్వాములు వున్నటువంటిచోట్ల ఈ విధంగా వుంది. వాళ్ళు శిస్తులు చెల్లించడం లేదు వాళ్లు కదలరు. Executive Officers గాని Trustees గాని వాళ్ళను ఏమి అనలేరు. దేవాలయాలకు

కావలసిన స్తోమతు లేక litigations లో వారితో నిలబడలేక మొత్తంపైన వారి చేతులకు పూర్తిగా స్వాధీనం అయిపోయిన పరిస్థితులువున్నాయి రెండవది పేద రైతులు సాగుచేసు కుంటూ శిస్తులు సక్రమంగాచెల్లిస్తున్నటువంటి ప్రాంతాలలో ఏవిధంగావున్నవో చూస్తే గత 1951 Act ప్రకారం ఈ రైతులకు ఒక సంవత్సరంగాని అంతకుమించి గాని lease auction వేసి యివ్వాలని వుంది దాని తరువాత 1956 లో Tenancy Act వచ్చింది దేవస్థానాలలో సేద్యం చేస్తున్నటువంటి రైతులు అనాదికాలంగా సేద్యం చేసుకుంటూ జాగ్రత్తగా శిస్తులు యిచ్చుకుంటూ న్యాయంగా పోతున్నప్పటికి వాళ్ళకు Act తో సంబంధం లేకుండా Act ను కూడా ఉల్లం ఘించి అనేక రూపాల్లో జబర్దస్తీగా Department దాన్ని auction వేయడం జరుగుతోంది కాని అది చట్టానికి విరుద్ధం, అయినప్పటికి యిలా అయితే ఎక్కువ డబ్బు వస్తుంది అలా అయితే తక్కువ డబ్బు వస్తుందని చేస్తున్నారు క్రొత్త Act లో దాన్ని సరిదిద్ది శిస్తులు సరిగ్గా చెల్లిస్తున్నటువంటి రైతులకు ఏ విధమైన రక్షణ కల్పించలేదు ఒక్క విషయం మాత్రం మార్చారు ఒక సంవత్సరం అనేబదులు 6 సంవత్సరాలు అని Tenancy Act కు tune చేసి మొత్తంపైన 6 సంవత్సరాలకు మించి lease వుండకూడదని చెప్పారు. యిది సరియైనటువంటిది కాదని మనవిచేస్తున్నాను. 6 సంవత్సరాలు పెట్టడం తప్పుఅని అనడంలేదు. 6 సంవత్సరాలకు మించి సేద్యం చేస్తున్న రైతుల సంగతి ఏమి కావాలని అడుగుతున్నాను చాలాకాలం నుంచి సేద్యం చేస్తున్నటు వంటి రైతులకు 6 సంవత్సరాలు కాదు 60 సంవత్సరాలనుంచి సేద్యం చేస్తున్న రైతులకు క్రొత్త Act వచ్చిన తరువాత బయటికి నెట్టుతారని అనుమానం కలుగు తోంది. దానికి ప్రభుత్వంయొక్క ఉద్దేశం ఏమిటో స్పష్టపరచాలని కోరుతున్నాను ఒకవేళ దేవస్థానాలలో వున్న కౌలు రేట్లకు మిగతా చోట్ల కౌలురేట్లకు కొంచెం వ్యత్యాసంవున్న మాట విజమే. చిన్నచిన్న దేవాలయాలకు డబ్బు కొంచెం తక్కు వగా వస్తున్నమాట నిజమే. కావాలంటే శిస్తు కొంచెం తక్కువగా వున్నచోట్ల పెంచితే అర్థంవుందిగాని, ప్రత్యక్షంగాగాని, దొడ్డిదారినిగాని ఈ Act ద్వారా అక్కడ వున్నటువంటి రైతులను తొలగించడానికి పూనుకోవడం మాత్రం ఈ Tenancy Act కు విరుద్ధం అవుతుంది. ఈ రోజునవున్నటువంటి చట్టానికి విరుద్ధంగా పోకూడదు దానికి సరియైనటువంటి స్పష్టమయినటువంటి పద్ధతిలో ఒక provision పెట్టుకొని ఈ సమస్యను పరిష్కరించాలని నేను అడుగుతున్నాను. ప్రధానంగా ఈ సమస్యను పరిష్కరించడానికి ఎక్కడ అయితే పెద్ద రైతుల చేతులలో ఈ భూములు వున్నాయో అటువంటి ధనిక భూస్వాములకు యివి కౌలుకు యివ్వవద్దని కోరుతున్నాను Auction system తీసివేయాలని చెపుతున్నాను. Auction పెడితే ఎక్కువ వస్తుందని మీరు అనవచ్చు. ఒక పెద్దవాడి చేతిలోకి వచ్చిన తరువాత ఆయన శిస్తు చెల్లించకపోతే department గాని trustees గాని చేసేది ఏమి లేదు కాబట్టి నేను చెబుతున్నటువంటిది ఏమిటి అంటే ఒక family holding కి మించినటువంటి పెద్ద రైతుకు ఎవరికి ఈ దేవాలయాల భూములు కౌలుకు యివ్వవద్దని రెండవది తోడక ఎవరయితే సేద్యం చేస్తున్నటువంటి పేదరైతులు వున్నారో అటువంటి

వారికి permanent గా ఈ దేవస్థానం వున్నంతకాలం వారు సాగుచేసుకొనేటటువంటి హక్కును యిస్తూ ఈ రోజున శిస్తు తక్కువగావుంది కాబట్టి దాన్ని కొంచెం పెంచ డానికి ఆలోచనచేసి ఆశిస్తును అతను చెల్లించునంతకాలం అతన్ని తొలగించకూడ దనేటువంటి పద్ధతిలో పెడితే ఈ సమస్య పరిష్కారం అవుతుంది దీనికి సరియై నటువంటి Provision Act లో తీసుకురమ్మని ప్రభుత్వాన్ని House లో కోరడం జరిగింది కాని Act లో వచ్చిన తరువాత దాన్నిగురించి స్పష్టమైనటువంటి provision కన్పించడం లేదు దాన్ని కొంచెం మార్చి ఒక సంవత్సరానికి బదులు 6 సంవత్స రాలు అని పెట్టి అంతటితో వదలివేశారు. ఈ రకంగా అస్పష్టంగా వుండడంవల్ల రేపుయింకా litigations, తగవులు మళ్ళీ eviction లు జరగడం అనేక సంవత్సరాలుగా సాగుచేస్తున్నటువంటి రైతులు ఈ Tenancy Act ప్రకారం మాకువున్న హక్కులు పోతున్నాయని ఆందోళన పడడం యివన్నీ వస్తాయి కాబట్టి అది ఏమీ లేకుండా చేయమని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ:—అధ్యక్షా! ఈ దేవాదాయ ధర్మాదాయాల బిల్లును బలపరుస్తూ కొన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకురాదలిచాను మన భారతీయులందరికీ కూడా దేవుడియందు నమ్మకం వుంది ఏదో కొంత మంది మిత్రులు మాత్రం దేవుడులేదని అంటూ వుంటారు ఈ దేవాలయాల పునర్నిర్మా ణానికి ప్రభుత్వం చాలా ఖర్చు పెడుతోంది. ఈ ఖర్చు చేయడంలో ఎక్కువ భాగం staff క్రింద ఖర్చు పెడుతోంది దేవాలయాల పరిపాలనకుగాను ఎక్కువ staff ను పెంచుతున్నారు తిరుపతి దేవాలయానికి ఒక లక్ష రూపాయలు ఆదాయం వస్తూవుంటే అదంతా కూడా staff నిమిత్తం ఖర్చయిపోతోంది కమీషనరు, డెపూటీ కమీషనరు, అసిస్టెంటు కమీషనరు, ఎక్జిక్యూటివ్ ఆఫీసరు, అసిస్టెంటు ఎక్జిక్యూటివ్ ఆఫీసరు అంటూ హోదాలు పెంచేయడంతో జీతాలు పెరిగిపోయి దానికి వచ్చిన లక్ష రూపాయల ఆదాయం వాళ్ల జీతాలకు సరిపోతోంది దేవాలయాల improvement మాత్రం జరగడం లేదు. అంచేత ఆ staff ఖర్చు తగ్గించడానికి ప్రభుత్వంవారు జాగ్రత్తగా పరిశీలించాలని కోరుతున్నాను రాష్ట్రంలో చిన్నచిన్న దేవాలయాలనేకం వున్నాయి శృంగవరపుకోట తాలూకాలో పుణ్యగిరిఅని వుంది అక్కడ ఒక దేవాలయంవుంది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలనుంచికూడ ప్రజలు అక్కడకు వస్తూవుంటారు. ఆ దేవాలయం కుంటుపడిపోతున్నది దాన్ని ప్రభుత్వం తీసుకోలేదు. అక్కడి ప్రజలు ఏదో కొంత ఉత్సవాలూ అవీ చేస్తూ వుంటారు అటువంటి దేవాలయాలను ప్రభుత్వం తీసుకొని improve చేసి ప్రచారం చేస్తే మంచిది. ఆ ప్రాంత ప్రజలే కాకుండా నాలుగైదు జిల్లాలనుంచి కూడా ప్రజలు అక్కడకు వస్తూవుంటారు. మహాశివరాత్రికనుకుంటాను అటువంటి దేవాలయాలకు ఒక పరిపాలన లేదు, establishment లేదు ఉన్నచోట మాత్రం యింకా ఎక్కువ staff ను పెంచేస్తున్నారు. లేనిచోట అసలు లేదు అంచేత కొన్ని దేవాలయాలు కుంటుపడి, శిథిలమై పోతున్నాయి ప్రతిమానవుడికీ దేవుడిమీద నమ్మకం వుంది అంచేతనే మహాశివరాత్రులు, సంక్రాంతులు-యివన్నీ జరుగుతూ వుంటాయి. దేవాలయాలను ప్రభుత్వం పునరుద్ధరించాలి. దేవాలయాలమీద వచ్చే

ఆదాయం అంతా staff క్రింద ఖర్చు చేయకుండా కొంత వేరే దేవాలయాల పునరుద్ధరణకోసం ఖర్చు చేయాలి కమీషనరు వున్నచోట మళ్లీ ఆయన క్రింద ఎక్కువ staff ను వేయకుండా ఆ డబ్బు కొంచెమంది అప్పటినో, వినివాళ్లనో పెట్టి దేవాలయాల అభివృద్ధి నిమిత్తం ఆ డబ్బు వినియోగిస్తే బాగుంటుంది. అలా చేస్తే కొన్ని వందల దేవాలయాలు ప్రభుత్వం చేతిలో వుంటాయని నేను మనవి చేస్తున్నాను విజయనగరం దగ్గరలో సారిపల్లి గ్రామంలో భోగీశ్వరస్వామి దేవాలయం వుంది. కీర్తిశేషులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు దేవాలయాల మంత్రిగా వున్నప్పుడు నేను ఆ దేవాలయం గురించి వారికి తెలియచేశాను. దాని పునరుద్ధరణకు ఆరువేల రూపాయలు estimate వేశారు. వేసిన తరువాత ఒక కంట్రాక్టరుకు యిచ్చారు పూర్వం దాన్ని దేవతలే కట్టారో, మానవులే కట్టారో గాని ఆలయం మాత్రం చాలా బాగుంది అక్కడ నేనొక గంటసేపు కూర్చున్నాను. ఒక నాగశీర్షం వచ్చి ఆలయం చుట్టూ తిరిగి వెళ్లిపోయింది. అదంతా forest area విజయనగరానికి ఒక మైలున్నర దూరంలో చంపానది వుంది అక్కడ first class అయిన దేవాలయాలున్నాయి అవి పూర్వం ఏ దేవతలో నిర్మించిన దేవాలయాలు. ఎవరూ పట్టించుకోక అలాగే వుండిపోయాయి అక్కడి గ్రామస్థులు చెప్పారు- 'ప్రభుత్వంవారు పర్మిషను యిస్తే యిక్కడ ఉత్సవాలు, యాత్రలూ జరిపించాలని మేము అనుకుంటున్నాం' అని నేను గవర్నమెంటుకు వ్రాశాను. అప్పుడు చర్య తీసుకున్నారు తరువాత ఏమైందోగాని అది ఆపేశారు చంపావతి నది విజయనగరానికి చాలా దగ్గర. అక్కడ రామతీర్థం మొదలైన దేవాలయాలు కూడా వున్నాయి. రామతీర్థం చాలా మహత్తరమైన దేవాలయం. అది పూజ్యులైన శ్రీ పి. వి. జి రాజా గారిదనుకుంటాను. అటువంటి దేవాలయాలక్కడ యింకా వున్నాయి. అక్కడకు మహాశివరాత్రికి ఒక లక్ష మంది జనం వస్తారు సుమారు 25, 30 వేల రూపాయల ఆదాయం వస్తుంది. కాని improvement లేక తగ్గిపోతోంది. అది ప్రైవేటుదనో ఎంచేతనో ప్రభుత్వం తీసుకోవడం లేదు శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలనుండి జనం వస్తూవుంటారు మహాశివరాత్రికి జయపూర్ నుండి కూడా వస్తూవుంటారు కాని అదంతా ఫారెస్టు ఏరియా కొండల్లో వుంది. సీతారామ కళ్యాణ మందిరం కొండమీద వుంది. ఇటువంటివి ప్రభుత్వం తీసుకొని శ్రద్ధ చేస్తే ఆదాయం కూడా పెరుగుతుందని మనవి చేస్తున్నాను.

సాధారణంగా ఈ దేవాలయాల భూములన్నీ ఏ భూకామందుకో లేకపోతే కంట్రాక్టరుకో పోతూ వుంటాయి పేదవాళ్లు కూడా దేవాలయాల రాబడికి ధనం ఇస్తున్నారు. కాని అవి వాళ్లకు అందుబాటులో లేవు. ఎంచేతవంటే ఎక్జిక్యూటివ్ ఆఫీసరుగారు వారికి అందుబాటులో వుండరు; వాళ్లు వారితో మాట్లాడలేరు. కాబట్టి అవి ఏ భూకామందుకో, కంట్రాక్టరుకో, లేకపోతే ఒక బస్సు యజమానికో పోతూ వుంటాయి వారికి యివతల కొన్ని వందల ఎకరాల భూములున్నా, కొన్ని వందల బస్సులు వున్నా దేవాలయాల భూములే దున్నుకోవాలి. ఆదాయం అంతా వాళ్లే సంపాదించుకుంటారు. యిటువంటి భూములు పేదవారైన హరిజనులకు, ఇతర పేదవారికీ యివ్వండి. వారుకూడా శిస్తులు కడతారు పేదవారే శిస్తులు సక్రమంగా

కడతారు. పెద్దవాళ్లు ఎగవేస్తారు. కనుక పేదవారు, భయభక్తులతో వున్నవాళ్లు, దేవుడంటే నమ్మకం వున్నవాళ్లకే ఈ భూములు యిస్తే వాళ్లకు సహకారము యిస్తే కొన్ని వందల కుటుంబాలవారు జీవిస్తారనీ, దేవాలయాల ఆదాయం సక్రమంగా వస్తుంది అనీ నేను ప్రభుత్వంవారికి మనవి చేస్తున్నాను

తరువాత - ఈ దేవాలయాలన్నీ ప్రభుత్వం తీసుకోవడంలేదు ఈ దేవాలయాల భూముల తాలూకు రైతులు చాలా యిక్కట్లు పడుతున్నారు నీటి సరఫరా సరిగ్గా లేదు. గ్రామాదులకు బ్లాక్ డెవలప్‌మెంటుగాని, యితర మంచినీటి సదుపాయంగాని లేవు ఇటువంటివాటిని ప్రభుత్వంవారు తీసుకొని ఒక రెమిషను లాగా యివ్వండి ప్రభుత్వంవారు దేవాలయాల యొక్క ధర్మాదాయం దేవస్థానం వారికి యివ్వండి లేకపోతే యింకొకరికి యివ్వండి, అవన్నీ తీసుకొని ఆయా చెరువులను బాగుచేస్తే చెరువుల క్రింద వున్న రైతులు బాగుపడతారు ఇంకొక విషయం ప్రాంతీయ సంఘాలలోనూ, కమిటీలలోనూ, స్టేట్ కమిటీలలోనూ హరిజనులకుకూడా ప్రాధాన్యం యివ్వాలని కోరుతున్నాను Untouchbility పోయింది, సంతోషమే కాని అక్కడక్కడ objections వున్నాయి. కొన్నికొన్ని దేవాలయాల్లో హరిజనులను పోనివ్వడములేదు. అంచేత హరిజనులకుకూడా అవన్నీ సరిచేసుకోడానికి కమిటీలో representation యివ్వాలని ప్రభుత్వంవారిని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి విశ్వేశ్వరరావు :— అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన బిల్లు. గవర్నమెంటువారిని నిన్న అడిగితే లా కమీషను రిపోర్టు లైబ్రరీలో పెట్టాం అన్నారు అది చదువుకుందాం అంటే పైపుచేసిన దాంట్లో ఆరవకాపీ పెట్టారను కుంటాను. అంటే - శాసన సభ అన్నా, శాసన సభ్యులన్నా అంత ప్రాముఖ్యత యిచ్చి దీన్ని చదువు కోండి అంటున్నారు ప్రతి సభ్యునికి ఒక్కొక్కాపీ యిచ్చేది పోయి పెద్ద పెద్ద కాపీస్ చదువుకోడానికి వీలులేనివి లైబ్రరీలో పెట్టాం చదువుకోండి అంటే మరి ఈ బిల్లు మీద మేం ఏం చెప్పాలి, అసలు గతంలో ఏమి జరిగిందీ, లా కమీషను రిపోర్టు యొక్క ప్రాముఖ్యత ఏమిటి ?—బిల్లుముందుగా యిస్తే ఉపయోగం వుండేది. గవర్నమెంటువారు శాసన సభను యింత తక్కువగా చూస్తున్నారా, శాసనసభలో జరగాలనే అభిప్రాయంతోనే యిస్తున్నారా—ఎందుకు యిస్తున్నారో నాకు అర్థంకావడం లేదు ఇలాంటి బిల్లు విషయంలో వారు శ్రద్ధ తీసుకోకపోయినా వారు సభ్యులకు యిచ్చిన గౌరవం ఏమిటోకూడా నాకు అర్థంకావడంలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—లైబ్రరీలో పెట్టిన copies చదవడానికే ..

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—నేనువెళ్లి అది చూడడానికి ప్రయత్నం చేశాను. ఒక typed copy ఉన్నది. అదికూడా 5 th copy నో, 6 th copy నో అనుకొంటాను ఒకటే పెట్టారు, మరి ఇంత మంది సభ్యులు దానిని ఏట్లా చదువుకోవాలి, ఎప్పుడు చదువు కోవాలి,

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ .—అది విచారిస్తాను.

*Sri Ramachandra Rao Deshpande* —On a point of submission, Sir. It is an important bill coming up for discussion and the Law Commission report should be provided and circulated.

*Mr. Deputy Speaker.*—The other day the Minister was saying that it is a huge report.

*Sri Ramachandra Rao Deshpande* —Whether it is huge or not we have to participate in the discussion. Copies should at least be legible and should not be of the type kept in the library.

*The Minister for Prohibition and Cultural Affairs (Sri M. R. Appa Rao)* —We shall see that a few more copies are placed in the library

శ్రీ వి. విశ్వేశ్వరరావు .—అధ్యక్షా. అవి ఈ వేళ జరుగుతున్నది. బహుశా అది ఈ వేళ పూర్తి చేయాలని అనుకొన్నారేమో.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ .—లేదు, ఎల్లుండికూడా ఉన్నది.

శ్రీ వి విశ్వేశ్వరరావు : —ఎల్లుండికూడా జరుగుతుందని అంటున్నారు. అయితే ఎప్పుడు పెడతారు మాకు ఎప్పుడు opportunity ఉంటుంది. First chapter ముఖ్యమైంది కాబట్టి, దాని copies అయినా ఎక్కువపెట్టి ఉంటె బాగుండేది. అదేమీలేకుండా ఊరికే మీరు చర్చించండి అంటె, ఇక్కడ కూర్చొని దానియొక్క విలువకూడా చూడకుండా చర్చిస్తే, అది ఏమీ ఉపయోగములేనటువంటి చర్చ అవుతుందని నా అభిప్రాయము.

*Mr Deputy Speaker* —I have asked to make certain arrangements. We will find out whether certain alternative arrangements can be made

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి ·—ఈ Hyderabad Endowments Regulations Act కూడాలేదు. నిన్న చెప్పాము కూడా. మరి Minister గారు ఏమీ చెప్పడం లేదు మరి అది library లో ఒక copy కూడా లేకపోతె. ఇంతపెద్ద చర్చలో ఎట్లా పాల్గొనగలుగుతాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు·—Sir C P. Ramaswami Iyer గారి Report కూడా అవసరం. వారు దేశమంతా తిరిగి దేవాలయాలమీద, Hindu Religious Institutions మీదవారుఒక పెద్ద report ఇచ్చారు. వారు 113 recommendations చేసినట్లు చెప్పుతున్నారు. అదంతా ఒక పెద్ద volume. అదికూడా ఎక్కడా లేదండి. అది library లో కూడా లేకపోతే, ఎలా చర్చ జరపాలి.

*Sri A. Balarami Reddy*:—It will be placed in the library shortly.

శ్రీ వి. విశ్వేశ్వరరావు·— రామస్వామి అయ్యరుగారు రిపోర్టుకూడా పెడతారా— సంతోషము.

శ్రీ కె గోవిందరావు —Law Commission Reportకూడా తీసుకువచ్చి table మీద పెట్టారు నేను చూస్తామనుకొంటే రెండు volumes ఉన్నాయండి. ఆ విధంగా అది last minute లో తీసుకువచ్చి పెడితే ఎట్లండి• పోనీ సాయంత్రం ఇంటికి ఇవ్వమంటె, ఇవ్వడానికి వీలులేదు, ఒకటే copy ఉన్నదన్నారు. Then how to study We must do some justice.

*Sri Ramachandra Rao* Deshpande —On a point of submission, Sir. Again I would like to draw your attention to the fact that the other statistics regarding endowments are not available for comparative study. I think it would be better if arrangements are made to make these available

*Mr. Deputy Speaker* —I shall find out whether it is possible to make available everything you want మొన్ననే చెప్పారు లైబ్రరీలో పెడతామని, పెట్టారు.

శ్రీ కె గోవిందరావు —పెట్టిన తరువాత కొన్నాళ్ల defer చేయండి

*Mr Deputy Speaker* —No, no, అదేమి లాభము

*Sri Ramachandra Rao* Deshpande —Members have to read them and take part in the discussion.

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్య·—బిల్లుకు సంబంధించిన మంత్రిగారు ఉండనే ఉన్నారు వారు చెప్పరాదా జవాబు Chief Minister గారు ఉన్నారు అక్కడ. వారికి చెప్పితే, వారు వినిపించుకోవడం లేదు వారు కాగితాలు చూచుకొంటున్నారు. వారేమైనా proxi Ministers.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్. — వారు చెప్పారంటె అది collective responsibility తో చెప్పినారండి.

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్య· —Collective responsibility కాదు మాకు కావలసింది. మాకు పుస్తకం వచ్చే responsibility కావాలండి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్·—అది చెప్పారుకదా పెడతామని

శ్రీ పి. వి. నరసింహారావు —లైబ్రరీలో పెట్టించామండి.

మిస్టర్ డిప్యూటీస్పీకర్ —ఒకటే copy ఉన్నదటండి అదికూడా fifth copyనో, sixth copy నో, typed copy, స్పష్టంగా కన్పడడం లేదనీ అంటున్నారు

శ్రీ పి.వి. నరసింహారావు.— తెప్పించుకొమ్మని చెప్పామండి. Copy కూడా పెట్టించాము. కాని ఎన్నో కాపీ నేను చూడలేదు. I will look into it.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— శ్రీ సి పి. రామస్వామి అయ్యరుగారి రిపోర్టు కూడా పెట్టాలని అంటున్నారు.

*Sri P.V. Narasimha Rao*:—Yes.

శ్రీ వి విశ్వేశ్వరరావు — తెలంగాణా దేవాలయ Regulations బిల్లుకూడా ఒకటి ఉన్నది అదికూడా కావాలి.

శ్రీ పి వి నరసింహారావు — ఏవేవి కావాలో ఒక list ఇస్తే, అన్నీ పెట్టిస్తామండి, మా దగ్గర ఉన్నంతవరకు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — ఇప్పటివరకు అడిగింది comparative studies of the other States. ఇతర States లో కూడా ఈ Endowments లో ఏమేమి జరిగింది, ఆ copies, Telangana Regulations, Sri Ramaswami Iyer's Report, Law Commission Report కూడా పెట్టిస్తే బాగుంటుందని.

శ్రీ పి. వి. నరసింహారావు. — Select Committee Meeting లోగా ఇవన్నీ పెట్టించడానికి ప్రయత్నం చేస్తాము ఈ Law Commission Report sixth copy కాకుంటే, first copy, second copy కావాలన్నా పెట్టిస్తాము.

శ్రీ పి సుబ్బయ్య — అధ్యక్షా, ఈ బిల్లు అంతా చూచిన తరువాత Tenancy Act దీనికి apyly అవుతుందా లేదా అనేటటువంటిది స్పష్టంగా అర్థం కావడంలేదు. నేను చూచినంతవరకు, apply కావడంలేదని తెలుస్తున్నది అలా అయినట్లయితే చాలామంది బీద రైతాంగానికి అన్యాయం జరిగేటటువంటి పరిస్థితి ఉన్నది. కాబట్టి Tenancy Act దీనికి applyచేసేటట్లుగా ప్రభుత్వము ఆలోచనచేయాలని కోరుతున్నాను. పోతే 91వ clause ఉన్నదండి అధ్యక్షా, దాంట్లో encroachment అంతాకూడా evict చేసేపరిస్థితి వచ్చింది దానివలన మన Courtsకుపూర్తి పని ఉంటుంది అన్నమాట. ఎందుకంటె, చాలా గ్రామాలలో దేవాలయాలకు సంబంధించిన భూమి అంతాకూడా గ్రామాలకు చాలా దగ్గరగా ఉంటుంది. కాబట్టి దానిని ఆక్రమించుకొని ఇళ్లుకట్టుకొని వున్నారు మార్కాపురంలో చెన్నకేశవస్వామి దేవాలయానికి సంబంధించినటువంటి 10 ఎకరాల భూమిలో ఆ గ్రామం పెరుగుతూ దాదాపు అయిదారువందల ఇళ్లు ఆ భూమిలో కట్టారు, ఇప్పటికి 20 సంవత్సరాలనుంచి. 91వ clause ప్రకారం చూచినట్లయితే, వాళ్లందరినికూడా అక్కడనుంచి evict చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అట్లాంటి పరిస్థితి అక్కడనేకాదు, చాలా పట్టణాలలో ఉన్నది కాబట్టి ఎక్కడైతే ఈ భూములను ఆయా ప్రాంతాలలో ఉండేవాళ్లు occupy చేసుకొని, చాలా సంవత్సరాలుగా ఉన్నారో, దానిని వళ్లకు market value ప్రకారంగా ఇచ్చేదానికొరకు ప్రభుత్వము నిర్ణయం తీసుకోకపోతే, దీనిని గనుక apply చేసేటట్లయితే, మన కోర్టులకు చాలా work ఉండేటటువంటి పరిస్థితి వస్తుంది కాబట్టి దీనిని ప్రభుత్వము చాలా తీవ్రంగా ఆలోచించాలని కోరుతున్నాను. పోతే, చాలాచోట్ల పూజార్లే దేవునికి ఎదురు తిరగడం, పూజారి అసలు ఆ భూమి నాది, దేవుడిది కాదు అని కోర్టుకు పోవడం జరుగుతున్నది ఈ విధంగా చాలాచోట్ల, దేవుడికి హక్కు ఉండేటటువంటి భూములకు వ్యతిరేకంగా పూజార్లు courts కు పోవడం జరుగుతుంది ఆ విధంగా పోయినప్పటికీకూడా, వాళ్లపైన ఎలాంటి చర్యతీసుకోకుండా వాళ్లను అట్టేపెట్టడంకూడా చాలాచోట్ల జరుగుతున్నది God and Satan అనేవిధంగా వాళ్లు ఉన్నారు. పూజార్లు దేవునియొక్క హక్కుకు వ్యతిరేకంగా, భంగకరంగా వ్యవహరించినప్పటి

కినీ, వారిపైన మనము చర్యతీసుకోవడంలేదు మార్కాపురంలో ఈ భూమికి సంబంధించినటువంటి ఒక పూజారి అసలు ఈ భూమి దేవునిదికాదు, నాది అని కోర్టుకు పోయాడు దేవునిది అని hold చేసినారు కోర్టు అయినప్పటికికూడా, అతను appeal కు పోయి మరీ పూజారిగా అక్కడ పనిచేస్తున్నాడు అందువల్ల ఎక్కడ యితే పూజార్లు దేవునియొక్క హక్కుకు భంగకరంగా ఉన్నారో అక్కడ వారిపైన సరియైన చర్యతీసుకోవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను

పోతే, ఈ చట్టములో దేవదాసికి సంబంధించినటువంటిది తెచ్చారు అధ్యక్షా, మన రాష్ట్రములో చాలావరకు దేవదాసీ ఇనాములంతాకూడా పట్టాలు అయినాయి, వారు అమ్మకొన్నారు, వెళ్ళిపోయినారు కనుక మరి ఎక్కడ దేవదాసి ఇనాములు ఉన్నాయో, మరి యీ క్లాజు ఎవరికి వర్తింపజేయాలో నాకు అర్థంకావడంలేదు ఎన్నో కేసులుకూడా వచ్చినాయి కోర్టులలో. దేవదాసి ఇనాములకు పట్టాలు అయిపోయి నాయి, అమ్మకొన్నారు కనుక ఈ క్లాజు ఇక్కడ ఎందుకు పెట్టవలసివచ్చిందో నాకు అర్థంకావడంలేదు దానిని తిరిగి పునరాలోచించవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. దేవాలయాలలో యీ రోజు ఉన్నటువంటి పవిత్రత అంతాకూడా చెడిపోవడానికి కారణం అక్కడ వుండేటటువంటి పూజార్లు, దేవాలయాలలో ఉండే పరిస్థితులు అని చెప్పకతప్పదు చాలామందికి నమ్మకం వున్నవారికికూడా నమ్మకం పోవడానికి కారణం ఏమిటంటే, ఆయా దేవాలయాలలో పూజార్లు అనుసరించే అవినీతి కరమైన, విచారకరమైన పనులు, ఆయా దేవాలయాలలో జరిగేటటువంటి మోసపు పద్ధతులు, ఇవే కారణమని చెప్పవలసియుంటుంది వీటన్నింటిని సవరించకుండా ఉంటే, నమ్మకం వున్నవారికికూడా నమ్మకం పోయేటటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. చాలా దేవాలయాలలో ప్రసాదాలుకూడా అమ్మకొంటున్నారు, ఊరికే పెట్టవలసినటు వంటిది. ఇది మనకు తెలియని విషయంకాదు చాలా పెద్ద ఆదాయాలు వచ్చేటటు వంటి దేవాలయాలు ఉన్నాయి-తిరుపతి, సింహాచలం, శ్రీశైలం, ఇటువంటివి మహా రాష్ట్రంలో పండరీపురం దేవాలయంలో వచ్చేటటువంటి ఆదాయంలో చాలాభాగము అక్కడ orphanage ఒకటి పెట్టి దానిని నడపడానికి వినియోగిస్తున్నారు దాంట్లో చాలా బ్రహ్మాండమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి కాని, ఇక్కడ మన తిరు పతి దేవాలయందగ్గర అటువంటి orphanage లేదు. అట్లాగే సింహాచలంవద్దకూడా లేదు. మరి "Service of humanity is due service to God" అని అక్కడ చాలమంది వికలాంగులు, అనాధులు ఇతరులు చాలామంది రక్షింపబడవలసినటువంటి వారు ఉన్నప్పుడు, వారిని orphanage లో చేర్చి ఈ దేవాలయాలలో వచ్చేటటువంటి ఆదాయం అంతాకూడా వాళ్లపైన ఖర్చుపెట్టడం చాలా సబబుగా ఉంటుంది. కాబట్టి ఆదాయం వచ్చేచోట ప్రభుత్వం అలాంటి orphanages పెట్టితే బాగుంటుంది పండరీ పూర్ మోడల్‌లో జరిగితే చాల బాగుంటుంది. నేను స్టూడెంటుగా ఉన్నప్పుడు పోయివచ్చాను. అక్కడ బ్రహ్మాండంగా జరుగుతోంది

ఈ బిల్లులో అప్పీల్స్ విషయంలో చాలా loose గా wording వున్నది ఒక రైతు దేవునికి వ్యతిరేకంగా నాకు adverse possession వచ్చిందని అంటున్నాడు. వాస్తవంగా దేవునిపేరిట పట్టా ఉన్నప్పటికీకూడ రైతు తన స్వంత హోదాలో

దాదాపు 40, 50 సంవత్సరాలుగా ఆ భూమి చేసుకుంటూ ఉంటే అతనిని ఏ చట్టం ద్వారా evict చేయాలో అర్థంకావడంలేదు 12 years to adverse possession అనేది దేవాలయాలకు వర్తిస్తుంది 50, 60 ఎకరాలు ఎప్పుడో లీజుకు తీసుకొని చేస్తున్నవారికి ఇప్పుడు దేవాలయానికి వ్యతిరేకంగా, adverse possession వచ్చిందంటున్నారు ఇప్పుడు Law Commission సవరించినట్లయితే 12 సంవత్సరాలు కాబట్టి వారిని ఎలా భూములనుంచి వెళ్ళగొట్టి వాటిని దేవాలయాలక్రిందకు తీసుకువస్తారో అర్థంకావడంలేదు చిన్నరైతులు ఎవరైనా తీసుకుంటే టెనెన్సీ ఆక్టు అప్లయి కాదు, ట్రస్టీ వస్తే వెళ్ళగొట్టవచ్చును. ఉంచవచ్చును అని ప్రొవిజన్సు ఉన్నవి కాని ట్రస్టీలుగా ఉంటూ 50, 60, 70 ఎకరాలు వారిక్రింద పెట్టుకొని అనుభవిస్తూ దేవునికి ఏదో కొద్దిగా తమకు ఇష్టంవచ్చినది ఖర్చుపెట్టుతూ దేవునికి వ్యతిరేకంగా adverse possession వచ్చిందంటూ — —

శ్రీ పి వి నరసింహారావు:—ట్రస్టీగా ఉన్న తరువాత adverse claim లేదు. He cannot have any adverse claim.

శ్రీ పి. సుబ్బయ్య:—కౌలుదారులము మేము, ట్రస్టీలముకాము, adverse possession వచ్చింది అని చెప్పినవి చాల ఘటనలున్నవి అటువంటివారిమీద ఏమి చర్య తీసుకుంటారు ? కోర్టులకుపోతే 12 years కు adverse possession వస్తుంది. ఏదైనా saving clause పెట్టుతారా ?

శ్రీ పి వి. నరసింహారావు —ట్రస్టీ అంటే — "Either trustee himself or any person who claims under him cannot"—ఆ సెక్షన్ వచ్చినప్పుడు క్లాజువారీ చర్చలో ఆ ఇబ్బందులు తొలగించి కట్టుదిట్టముచేయుటకు గౌరవ సభ్యులు చెబితే తప్పకుండ ఆలోచిస్తాము

శ్రీ పి సుబ్బయ్య —ఈ చట్టంక్రింద appeals, suits వగైరా విషయమై కేంద్రీకరించి పనిచేయవలసిన అవసరం ఉన్నది. ఆస్తులు లేకుండాఉంటే దేవాలయాలు సక్రమంగా ఉండవు ఆస్తులు ఉండి సక్రమంగా ఆదాయం రాబట్టగలిగితేగాని ఈ institutions నడవవు దానికోసం పగడ్బందిగా చేసేట్లు ఈ క్లాజులో ఉండాలి. దీనికి సంబంధించినంతవరకు ఆ సెలెక్టు కమిటీవారి అభిప్రాయాలు ఏమిటో మాకు యిస్తే బాగుండేది. అది లేనందువలన టెనెన్సీ ఆక్టు దీనికి అప్లై అవుతుందో లేదో అర్థం కావడంలేదు దాని విషయం స్పష్టంగా తెలియాలంటే వారి అభిప్రాయం. దాని కాపీలు మాకు ఇప్పించాలని కోరుతున్నాను.

చారిటబుల్ ఇన్‌స్టిట్యూషన్సు ఉన్నవి. వాటికి సంబంధించిన ఆస్తులు భూములు ఎవరో దానంగా ఇచ్చారు. ఆ దాతలయొక్క కుమాళ్లు, వారసులు ఉంటారు. వారు ఆ దానంయొక్క purpose పోయిందని ఆ ప్రాపర్టీని స్వంత ప్రాపర్టీగా వ్యవహరిస్తున్నారు. ఆ పరిస్థితులు కూడ జాగ్రత్తగా ఆలోచించాలి. వీటన్నింటి పరిశీలనకు charitable endowments ఆస్తిపాస్తుల విషయమై — ఏ ఏ దేవాలయానికి ఎంత ఆస్తి ఉన్నది. ఎంత ఖర్చు చేస్తున్నారు. ఆస్తి ఎవరిక్రింద ఉన్నది. ట్రస్టీ ఎవరు.

ఆ వివరాలన్నీ తెలుసుకొనుటకు గవర్నమెంటు అఫిషల్సుతోనైనా ఒక కమిటీ వేస్తే బాగుంటుంది అన్ని విషయాలు తెలుసుకొనుటకు లీగల్‌గా ప్రొసీడ్ కావడానికి వారు యిచ్చే రిపోర్టును బట్టి వీలవుతుంది కనుక వెంటనే అటువంటి కమిటీని వేయాలని కోరుతున్నాను.

ఈ దేవాలయాలలో ధర్మదర్శనం చాలచోట్ల లేదు మేము మహానంది పోయినపుడు ఉదయం దర్శనానికి టికెట్ తీసుకోవాలన్నారు పేదవారైనప్పటికీ టికెట్ లేనిదే లోపలకు రానివ్వము—అన్నారు వారికి ఎప్పుడో సాయంత్రం ధర్మదర్శనం ఉంటుందన్నారు చాలదూరం నుంచి పేదవారు వచ్చినప్పుడు డబ్బులు ఉండకపోవచ్చు, ఉదయంపూట కూడ ధర్మదర్శనం ఏర్పాటు చేయాలి.

దేవస్థానాలలో స్టాఫ్‌ను గవర్నమెంటు సర్వెంట్సుగా పరిగణించాలి డబ్బు ఎక్కువయినా ఫర్వాలేదు ఇప్పుడు ఫండ్స్ మిస్ అప్రొప్రియేషన్ ఎక్కువగా ఉన్నది ఆడిట్ కూడ పగడ్‌బందీగా జరిపితే లూప్‌హోల్సు ఉండవు

శ్రీ ఎస్ రామస్వామి చౌదరి (వేమూరు) — అధ్యక్షా, ఇదివరకు ఉన్న చట్టమును సవరించటము అవసరము అయినది అందువల్లనే మన మంత్రివర్గం యీ సవరణ చేస్తున్నది. నిశ్చయముగా యీ యాక్టు రాకముందు యీ దేవాలయములు ఎంత దుస్థితిలో ఉన్నవో చెప్పటానికి వీలులేదు. 1927 లో మొదట యీ యాక్టు వచ్చింది. అంతవరకు దాదాపు దేవాలయాలన్నీ నామ రూపాలు లేకుండా నశించే స్థితి అయిపోయింది. ఆస్తులన్నీ అర్చకుల చేతుల్లో ఉన్నవి ఆ అర్చకులు ఆ భూములు ఆక్రమించుకొని పంటలు తినటం తప్ప, దేవాలయాలకు దమ్మిడీ ఖర్చు పెట్టబడలేదు. యాక్టు వచ్చిన తర్వాత దేవాలయాల స్థితి మారిపోయి, కొత్త కళ వచ్చి, గ్రామాలకు చక్కని కళ తెచ్చి "దేవుడు ఉన్నాడు, ఫరవాలేదు" అని భావించే అవకాశం కలుగజేసి దేశంలో భక్తి ప్రపత్తులు పెంపొందింపజేసినందుకు చాలా సంతోషము. రామదాసు, త్యాగరాజు మొదలగు భక్తిపరులు పుట్టి ఆంధ్రజాతిని, ఆంధ్రదేశాన్ని హిందూమత భక్తిప్రపత్తులుగా చేసి ఎంతో అభివృద్ధికి తేవటం జరిగింది. మొట్టమొదట హిందూదేశంలో – ఆర్యవర్తనములో, ఉత్తర హిందూస్థానములో ఎక్కువ భక్తి ఉన్నదని అనుకొంటాము కాని భారతదేశములో మొట్టమొదట దేవాలయముల యాక్టు తెచ్చినది మన మద్రాసు రాష్ట్రప్రభుత్వము, మద్రాసు రాష్ట్రము ముందంజ వేసింది. అందువల్ల మద్రాసు రాష్ట్రాన్ని చూసి ఇవాళ అఖిల భారత ప్రభుత్వము రామస్వామి అయ్యర్ కమిటీని వేసి ఒక రిపోర్టును తయారు చేయంటే—వారు దేశమంతటా తిరిగి, అన్ని ప్రాంతాలు తిరిగి చక్కని రిపోర్టు తయారుచేశారు. ఆ రిపోర్టు మన మంత్రివర్యులు సెలక్టు కమిటీ నాటికి అందజేస్తామన్నారు. ఇటువంటి యాక్టు ఏర్పడటం చాలా అవసరము ఎండోమెంట్స్ స్వంతానికి ఉపయోగించుకొని పెద్దపెద్ద ఆస్థిపరులు అనుభవిస్తూ, సరిఅయిన మొత్తాలు దేవునికి చెల్లించకుండా ఉన్న కేసులు అనేకం ఉన్నవి అటువంటి లోపాలను యీ బిల్లు తీర్చి, దేవాలయాల అభివృద్ధికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాను. మనం ఇంగ్లీషు ప్రభుత్వం క్రింద ఉన్నప్పుడు—నేను హరిజన సేవా సంఘం తరఫున

ట్రావెన్‌కూర్ స్టేటు వెళ్ళే భాగ్యం కలిగింది. అక్కడి దేవాలయములు చూస్తే-ఆ దేవాలయముల దగ్గరకుపోయిన ప్రతివాడికి భక్తిప్రపత్తులు వాటంతట అవే కలుగుతాయి సత్యము, ధర్మము అనుసరించాలి, పాపకార్యాలు చేయకూడదు-అవన్నీ జ్ఞాపకం వస్తాయి. అక్కడి దేవాలయాలను ఎంతో పరిశుభ్రంగా అట్టి పెడతారు. దేవున్ని ఎంతో చక్కగా అలంకరిస్తారు. దేవాలయాలలో చక్కని పూజలు చేసి, చక్కని మంత్రాలు చెప్పి, హిందువులందరిని ఆకర్షించేటట్లు చేస్తారు. త్రివేంద్రం దేవాలయములో ప్రతిరోజు ఐదువేల మంది బీద విద్యార్థులకు భోజనము పెడుతున్నారు. నిజంగా అది చూస్తే చాలా పరమానందము అయినది. ఇటువంటి వసతులు మన ప్రాంతంలో కూడ ఎప్పుడు ఏర్పడుతాయా? అని నాకు అనిపించింది. మనకు పెద్దపెద్ద దేవాలయాలు, తిరుపతి, సింహాచలం, పొన్నూరులాంటివి అనేకము ఉన్నవి. ఆ మోస్తరుగా యీ దేవాలయాలలో బీదవిద్యార్థులకు అన్నదానము చేసి, విద్య పెంపొందింపజేసే అవకాశం మన ప్రాంతంలో కూడ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూశాము. కొంతవరకు తిరుపతిలో దేవస్థానంవారు హెచ్చు డబ్బు వెచ్చించి చక్కని కళాశాలలు, విశ్వవిద్యాలయము పెట్టి విద్యాప్రబోధము చేస్తున్నందుకు చాలా సంతోషము. తిరుపతిలో కలవారికే-స్థితిపరులకే-వసతులు సౌకర్యాలు ఏర్పడుతున్నవి. సంతోషమే; దానిని కాదనము. కాని వారికంటె ఎన్నో రెట్లు సామాన్య ప్రజలు అక్కడకు వస్తున్నారు వారు తలదాచుకొనటానికి చోటులేదు. ఎండకు ఎండి, వానకు తడిసి ఎంతో బాధపడుతున్నారు. అక్కడికి వచ్చే సామాన్య జనులకొరకు షెడ్స్ వేయించి, తలదాచుకోటానికి వసతి కల్పించి, సామాన్య ప్రజలకు సంతోషము కలుగజేసి, వారి బాధలు తీర్చవలసిందిగా ఆ దేవస్థానం కమిటీ వారిని, మంత్రివర్గాన్ని, మా ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారిని కోరుతున్నాను. ఈ దేవాలయాల ధనం ఖర్చుపెట్టి అనేక పాఠశాలలు పెట్టాలి. వేద పాఠశాలలు, సంస్కృత పాఠశాలలు, ఆగమ పాఠశాలలు పెట్టి దేశంలో చక్కగా భక్తి ప్రపత్తులు, విజ్ఞానం కలుగజేయాలి. అసలు మన హిందూమతం కొంత కాలానికి లేకుండాపోతుందేమోనని అనిపిస్తున్నది. ఎందుకంటె-యీ రోజున ఆ సంస్కృతము, వేదాలు చదివేవారు లేకుండాపోతున్నారు. వాటికి ఆదరణ లేకపోవటంవల్ల అందరూ ఆ చదువు మానివేసి కళాశాలలకు, యూనివర్శిటీలకు వెళ్లి చదువుకొని భక్తి గడుపుకొనే పరిస్థితి ఇవాళ భారతదేశంలో ఏర్పడింది. ఉత్తరహిందూస్థానంలో హరిద్వారంలో చూస్తే-అక్కడ ప్రతిదినం గంగానదీ తీరాన వేలకొలది భక్తులు కూర్చుని పాటలు పాడుతూ, ఎంతో చక్కగా భక్తిప్రపత్తులు కలుగజేస్తూ తన్మయులను చేస్తారు. అక్కడ ఉన్నంతసేపూ భగవంతునితో లీనమైపోతాము. ఇంకొక అన్య చింతన ఉండదు. భక్తిప్రపత్తులమైపోయి ఎంతో అద్భుతంగా భగవంతునితో లీనమై పోతాము. అమృతసర్‌లో సిక్కుల దేవాలయం-సువర్ణదేవాలయం-ఉంది. ఆ దేవాలయంచుట్టూ కోనేరుగట్టు వెంబడే వందలకొలది భక్తులు కూర్చుని చక్కని గానం చేస్తూఉంటారు. భగవత్‌ప్రపత్తి, భక్తిప్రపత్తితో కూడిన ఆ భక్తిప్రబోధలు, కీర్తనలు వారు పాడుతూ ఉంటే ఎంతో అద్భుతంగా అక్కడ కూర్చుండిపోయి వినాలని అనిపిస్తుంది. అటువంటి ఏర్పాట్లు మన ఆంధ్ర దేశంలో పెద్ద క్షేత్రాలలో ఏర్పాటు

చేసి ఆంధ్రజాతినంతా భక్తిప్రపత్తులతో కూడుకొనేటట్లు చేసి, మనమంతా నీతి న్యాయం ధర్మం చేయాలని భగవత్‌భక్తులుగా ఉండాలని, పాపకార్యాలు చేయకూడదని ప్రబోధము కలుగజేయమని నేను దేవాలయాల కమిటీలవారినందరిని ప్రాధేయ పడుతున్నాను. కొన్ని దేవాలయాలు ప్రయివేటు వ్యక్తులవి ఉన్నవి అంతకంటె దారుణం మరొకటి లేదు వారి తాతలో ముత్తాతలో కట్టించిపోయిన దేవాలయాలు అవి. వాటిని తర్వాత వారందరు శాశ్వతంగా అనుభవించవలసిన అవసరంలేదు ఆసలు యీ దేవాలయాలు నిర్మించినవారంతా, చక్కని ఏర్పాట్లు చేసి దేవునికోసం ఆస్తి అంతా ఉపయోగించి ధర్మాలుచేసి పోయారు. తరువాత, వారి సంతానం వచ్చి, ఆ దేవునికి ఏ కొద్దో ఖర్చు పెట్టి, మిగిలినది అంతా స్వయంగా భోజనం చేస్తున్నారు ఇటువంటి లోపాలు పోవటానికి యీ చట్టంలో చక్కని ఏర్పాట్లు చేయబడతాయని నేను ఆశిస్తున్నాను దేవాలయ అర్చకులు ట్రస్టీలు ఉన్నారు దేవాలయానికి పోగానే దేవుడు ప్రత్యక్షం అయ్యేటట్లు ఆ భక్తిప్రపత్తులు మనలో కలిగేటట్లు ఆ అర్చకులు కలుగజేయటంలేదు వచ్చే డబ్బులో తమ షేర్ ఎంత వస్తుందా అనే ఆలోచనలో ఉన్నారు ప్రజలకు భక్తిప్రపత్తులు కలుగజేసి, దేవుడు ఉన్నాడనే ఆస్తికత్వాన్ని కలుగజేసి అర్చకులు భక్తిని పెంపొందింపజేయాలి అర్చకులకు విధిగా పరీక్షలుపెట్టి ఆగమశాస్త్రాలు నేర్చుకొన్నవారినే అర్చకులుగా, ట్రస్టీలుగా అట్టెపెడతామని చెప్పండి ఒక సంవత్సరం ఆరు నెలలు టైమ్ ఇవ్వండి. ఆ ఆగమశాస్త్రాలు నేర్చుకొని పూజలు జరపటానికి వారికి శక్తి ఉంటేనే వారిని అట్టిపెంట్టండి. లేకపోతే వారిని తీసివేయండి దేవాలయాల్లో ఉత్సవాలకు హరికథలు చెప్పించి, భక్తిప్రపత్తమైన నాటకాలు వేయిస్తే, దేశంలో భక్తి ప్రబలుతుంది ప్రజలు నీతిపరులు అవుతారు. ఏరియాకమిటీలు ఆయా దేవాలయాలలో ఉత్సవాలకొరకు కొంత డబ్బు మంజూరు చేయమంటే, ఆ అసిస్టెంట్ కమీషనర్ చేయరు. చాలా కొద్ది మొత్తం మాత్రమే ఇస్తారు భక్తిపోతున్నది. దేవున్ని మరచిపోతున్నారు; అటువంటి పరిస్థితులలో ఉత్సవాలకు, ఇటువంటి కాలక్షేపాలకు ఇచ్చే డబ్బు హెచ్చు చేయమని నేను ఎన్నోసార్లు అసిస్టెంట్ కమీషనర్‌కు చెప్పాను. సరే అంటారుగాని, యధాప్రకారం బడ్జెట్‌లో కొద్దిమొత్తం వేసి పంపిస్తారు. అటువంటివి లేకుండా ఆ ట్రస్టీలు కోరిని మొత్తాన్ని ఇచ్చి, ఇటువంటి సత్కార్యాలు చేసి జాతిని భక్తిప్రపత్తులనుగా చేయటానికి అవకాశం కలుగజేయమని నేను కోరుతున్నాను. దేవాదాయశాఖలో ఉద్యోగులు చాలామంది అవుతున్నారు. కమీషనర్ ఉన్నారు. మళ్లీ డిప్యూటీ కమీషనర్ ఎందుకు? కొన్ని అధికారాలు అసిస్టెంట్ కమీషనర్స్‌కు ఇచ్చి, వారిచేత అధికార నిర్వహణ చేయిస్తే మనకు కొంత డబ్బు మిగులుతుంది. ఏరియాకమిటీలు తీసివేయాలని యీ బిల్లులో ఉండటం విచార కరము. ఏరియా కమిటీలు పోయినట్లయితే అక్కడ అంతా దేవాలయాల సిబ్బంది అధికారులే పెత్తనం వహిస్తారు వారికి దేశంలో ఏమి జరిగేది అక్కరలేదు. ప్రజల వాంఛితాలు వారికి తెలియనక్కరలేదు. వారు జీపుకార్లలో వచ్చి, తమ అధికారాలు చెలాయించిపోతూఉంటారు. కాబట్టి ఏరియాకమిటీలు తప్పకుండా అట్టేపెట్టమని మనవిచేస్తున్నాను. ఏరియాకమిటీలు ఉంటేనే ప్రజలకు సంబంధించిన ప్రతినిధులు అక్కడ ఉండి, పరిపాలన చేసి, కొంత న్యాయం ధర్మం చేస్తారు. కమీషనర్ దగ్గర

నుండి ఇన్స్పెక్టర్ లెవెల్ వరకు-మతవిద్య, సంస్కృతవిద్యలో కొంత ప్రవేశంకలిగి, హిందూమతం ఏమిటో తెలుసుకోటానికి శక్తి కలిగినవారినే యీ ఉద్యోగులుగా ఏర్పాటు చేస్తే నిశ్చయంగా యీ దేవాలయాల పరిపాలన ఇంత అక్రమంగా పోదు గ్రామాలలో చిన్న చిన్న దేవాలయాలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ ఉన్నారు. ఎవరైతే సంస్కృతం నేర్చుకొంటారో, ఎవరైతే చక్కని శ్లోకాలు పాడుతారో, ఎవరైతే భక్తిప్రపత్తులతో ఉంటారో అటువంటివారికి—యీ ఉద్యోగాలు దొరికే అవకాశం కలిగిస్తే మనదేశంలో ఇంకా భక్తిప్రపత్తులు పెరుగుతాయి. భగవద్గీతలో ప్రతి సంవత్సరం పరీక్షలు పెట్టి భగవద్గీత చక్కగా చదవగలిగినవారికి బహుమతులు ఇచ్చే ఏర్పాట్లు చేయమని యీ దేవాలయాలకమిటీలను, కమీషనర్ గారికి యీ మంత్రివర్గాన్ని కోరుతున్నాను. అట్లాగే Tenancy Act ఉన్నది దానిని కూడ apply చేయాలని కొంతమంది మిత్రులు చెపుతున్నారు. కేరళదేశం నిన్నటివరకు ఎవరిక్రింద ఉన్నది? నంబుద్రిపాది రాజ్యం అది. ఆ నంబుద్రిపాది రాజ్యంలోకూడ దేవాలయాల ఆస్తులకు అది వర్తింపకుండా చేశాడు దేవాలయాల ఆస్తులకు Tenancy Act apply చేస్తే ఆంధ్రదేశంలో దేవాలయాలు మూడువంతులు మూసివేయవలసివస్తుంది. అసలు ఉన్న ఆదాయమే తక్కువ. పెద్ద పెద్ద ఆదాయాలు వచ్చే దేవాలయాలు ఏకోద్దో ఉన్నాయి. అటువంటప్పుడు దేవాలయాల ఆస్తులకు Tenancy Act apply చేయడం చాల అన్యాయం. హిందూమతం దాదాపుగానశించే అవకాశాలు కలుగ జేయవద్దని, నంబుద్రిపాదిని ఆదర్శంగా తీసుకొని దేవాలయాలకు Tenancy Act apply కాకుండా ఉండే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను దేవాలయాల యొక్క భూములను సామాన్యరైతులకు, 10 ఎకరాలలోపు ఉన్నరైతులకే యివ్వమని కోరుతున్నాను.

*Sri K Govinda Rao* —On a point of Information, Sir కేరళలో నంబుద్రిపాద్ మంత్రివర్గం Tenancy Act ను దీనికివర్తింపచేయలేదని అన్నారు. అది Tenancy Act కాదు Land ceiling Act Agrarian Bill గురించి చెప్తున్నారు. ఇప్పటికే మన Tenancy Act వర్తించబడింది. There is no doubt about that question.

శ్రీ ఎస్ రామస్వామి చౌదరి.—పెట్టుకోడానికి అవకాశం ఉన్నది. అట్లా చేస్తేనే దేవాలయాలు ఉంటాయి హిందూమతం ఉంటుంది. కనుక అట్లా apply చేయవద్దని ప్రార్థిస్తున్నాను 1,000 రూపాయలు 2,000 రూపాయల ఆదాయం వచ్చే ప్రతిదేవాలయంలో ప్రతిరోజు పురాణ కాలక్షేపం పెడితే బాగా ఉంటుంది. దేశంలో భగవంతుడు ఉన్నాడు. హిందూమతం యింకా బ్రతికిఉన్నదనేది మరచి పోకుండాచేసి. హిందూమతాన్ని గురించి వివేకానందస్వామి ప్రపంచంలోని అన్ని దేశాలలో చాటి, హిందూమతం గొప్పదనాన్ని చెప్పి రామకృష్ణ దేవాలయాలు కట్టించి ఇప్పటికీ హిందూమతం యింతగొప్పదని ప్రపంచం అంతా ఆశ్చర్యపడేటట్లుగా చేశాడు. అటువంటి హిందూమతాన్ని కాపాడాలంటే శాశ్వతమైన చక్కని ఏర్పాట్లు ఈ Act లో చేసి హిందూమతాన్ని కాపాడి హిందూజనులను భక్తి ప్రపత్తులనుచేసి ముముక్షువులుగా సత్యధర్మ నిరతులుగా చేయాలని కోరుతూ విరమిస్తున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులకు నమస్కారములు.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు:—అధ్యక్ష మహాశయా, ప్రభుత్వం యొక్క thinking ను గురించి నేను చెప్పదలిచాను. ఈ బిల్లుపేరు Andhra Pradesh Charitable and Hindu Religious Institutions Bill, 1965 అని ఉన్నది. వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఒక చక్కని మాట చెప్పారు. కాని ఆయన angle of vision వేరు నేను యింకో Angle of visio తో చెప్పదలంచాను. హిందు అనే శబ్దం ఈ బిల్లు ప్రకారం అది ఒక religious term క్రింద పరిగణించినట్లు తెలుస్తున్నది. నేను స్పష్టపరచదలిచాను Hindu is not a religious term. హిందు అనే శబ్దం దానికి genesis ఏమిటంటే సింధు అనే శబ్దంనుంచి వచ్చింది సింధునదీ తీరంలో నివశించేవారందరు సప్తసింధువులను ప్రాచీనకాలంలో వారిని ఆపేరుతో పిలిచేందుకు పరిపాటిక్రింద ఉన్నది 'స' 'హ' క్రింద మారడం మనం చూస్తున్నాము. హప్త సప్త అనేశబ్దాలు మీకుతెలుసును. ఆ చర్చలోకి పోయి సమయాన్ని వృధాపరచలేను. 'స' 'హ'గా మారి సింధు అనేది హిందుగా మారిందని ఈ సప్త సింధుదేశంలో నివసించే వారందరిని హిందువులో సింధువులో అని పరిగణించబడుతున్నారు ఇప్పుడు దానినే హిందూ అనే శబ్దానికే ఒక religious colour యివ్వడం అనేది తప్పు. అలా యివ్వకూడదని నా ప్రార్థన. అలా యిచ్చినట్లయితే ఇది బహుశః మన secularism నకే వ్యతిరేకం ఏమోనని వావిలాల గోపాలకృష్ణయ్యగారు అన్నారు వారి వాదంలో కొంత force లేకపోలేదు. సుబ్బారావుగారు దానితోపాటు లింగాయతులు అనేశబ్దంకూడ దానిలో add చేస్తే బాగా ఉంటుంది అన్నారు. ఇది ఎందుకు మనకు? హిందు శబ్దాన్నే delete చేస్తే అది అందరికి అనువర్తింపచేసేటట్లు చేస్తే బాగా ఉంటుందిగదా? హిందుశబ్దం religious term కానప్పుడు Hindu religious అంటే ఎవరైన దానిని నిర్వచించగలుగుతారా? అని నేను ప్రశ్నిస్తున్నాను. Government కు సంబంధించిన వారైనాసరే యింకెవరైన సరే వాళ్ళందరికి నా ప్రశ్న హిందూమతం అనేది ఒకటి ఉన్నదా? మనలో శాక్తేయులని, రామానుజమతస్థులని, సిక్కులు అని యిలాగ వివిధ మతాలు ఉన్నాయిగాని హిందూ మతం అనేది ఒకవిశిష్టమైన మతం ప్రపంచంలోనే లేదు—హిందూదేశంలో నివశించే వివిధ మతాలకు చెందిన వాళ్ళందరను కలిపి మనం హిందువులము అని అంటున్నాము. అంతేగాని ఒక religious పదముక్రింద దానిని యింతవరకు మనం వాడటంలేదు. ఇది ఐతిహాసిక సత్యం. గవర్నమెంటువాళ్ళు ఈ హిందుశబ్దాన్ని delete చేస్తే బాగ ఉంటుంది. Delete చేస్తే ఒక ఐతికహాసిక సత్యాన్ని గుర్తించినట్లు అవుతుందని నేను ఎండోమెంటు మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను ఈ ఎండోమెంటుబిల్లుకే హిందూ అనే శబ్దం వాడతేదు Hindu Code Bill అని యిలాగ ప్రతిది హిందువులకు సంబంధించినదని బిల్్సుతయారుచేసి ప్రతి పాదించడం ఒక అలవాటు అయిపోయింది. ప్రభుత్వం తలపెట్టింది ఒక సెక్షన్ గురించి మాట్లాడడం, వాళ్ళకే disablities create చేయడం అనేది అప్రసంగికం కాబట్టి దానివిషయంలో చెప్పదలచుకోలేదు కాని గవర్నమెంటువారి thinking ఏదైతే ఉన్నదో దానిలో మార్పు రావాలి. ఈ thinking ను వదలిపెట్టాలని వారిని ప్రార్థిస్తున్నాను. వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినమాట నేను సమర్థిస్తున్నాను. దేవాలయాల ఆదాయం ఆలయాల యొక్క

వ్యయం ఎక్కడ అవుతున్నది ? వెంకటేశ్వర యూనివర్శిటి అని యిలాంటి కొన్ని irreligious bodies అనండి, non religious body అనండి, డబ్బువ్యయపెడుతున్నారు. ఇతర దేశాలనుంచి మనదేశానికి డబ్బు వచ్చి proselytization నిమిత్తమై క్రిస్టియన్స్ ఖర్చుపెడుతూఉంటే ఈడబ్బు ఆ proselytization ఆపేందుకైనా వినియోగపడితే బాగా ఉంటుందని ప్రభుత్వంవారిని నేను హెచ్చరించదలిచాను. అట్లాగాని మీరు చేయక పోయినట్లయితే— మన ఉత్తరభారతదేశంలో Nagaland సమస్య ఎట్లావచ్చినదో మీకుతెలుసు. డాక్టర్ ఎలన్ అనేవాడు Nagaland గురించి ఒక చిన్నపుస్తకం వ్రాశాడు నిజంగా ప్రతివాడు ఆపుస్తకాన్ని చదవాలని నామనవి నేటిపరిస్థితి Nagaland లో కలిగేందుకు ముఖ్యకారణం Christian Missionaries అని స్పష్టపరచాడు. కాబట్టి ఈ Christian Missionaries యొక్క activities మనదేశంలో ఏవైతే జరుగుతున్నాయో, అవి political bias తో జరుగుతున్నాయి Political aggrandizement కొరకు జరుగుతున్నాయి National interest కు వ్యతిరేకము అనే విషయాన్ని గుర్తించి, దేవాలయాలద్వారా వచ్చేఆదాయాన్ని సద్వినియోగపరిస్తే, యిలాంటి proselytization ఆపేందుకు అయినా వినియోగిస్తే బాగుంటుందని సూచనచేస్తూ నేను ముగిస్తున్నాను.

శ్రీ కె. రాజమల్లు (చిన్నూర్).—అధ్యక్షా, నేను మినిష్టర్‌గారు ప్రవేశపెట్టిన బిల్లును సమర్థిస్తూ, ఎలాగైన యిది సెలక్టుకమిటికి పోతున్నది కాబట్టి నాకు తోచిన కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను ఇప్పుడు మొత్తం మనదగ్గరఉన్న temples 7,279. మఠాలు 141, 110 specific endowments, 899 minor temples అని మాకు యిచ్చిన administrative reports లో information నాకు దొరికింది. అయితే, వీటన్నింటిపై ఒకసమగ్రమైన పరిపాలనవుండాలని. వీటిపై వచ్చే ఆదాయం సద్వినియోగం చేయాలనేవుద్దేశంతో యీబిల్లు తేబడింది మొత్తం దేశంలోవున్న ఎండోమెంట్సుకు సంబంధించి ఆయారాష్ట్రాలలో చట్టాలు ఏరకంగా వున్నాయో చూద్దామని లైబ్రరీలో ప్రయత్నిస్తే ఆపుస్తకాలేమీలేవు ఒక్క మద్రాసు ఆక్టు మాత్రమేవున్నది. ఆఆక్టును, మంత్రిగారు యిప్పుడు ప్రవేశపెట్టినదానివిచూస్తే, మద్రాసు ఆక్టు కంటే యిది చాలా అభివృద్ధికరంగా కనబడుతుంది. అక్కడ ఏరియా కమిటీలువున్నాయి మనవద్దకూడా యిక్కడ ఒకప్పుడు ఏరియాకమిటీలు వుండేవి. తీసివేశారు. మద్రాసు ఆక్టుప్రకారం అక్కడి ఏరియాకమిటీస్‌లో అసిస్టెంటు కమీషనర్ చైర్మన్‌గావుంటాడు. ఆఏరియాలో నాలుగుగాని, అయిదుగాని ఎన్నివున్నా అతనే చైర్మన్‌గా వుంటాడు. అదితీసివేసి, యిక్కడ ఎక్కువ అధికారాలు ట్రస్టీలకు యివ్వడంజరిగింది. ఇదిచాలా అభివృద్ధికరమైన విషయమని నేను అనుకుంటున్నాను. ఏరియాకమిటీలవలన అనేకయిబ్బందులు వస్తాయి మనం చూస్తూనేవున్నాం. ఏరియా కమిటీలలో నామినేషన్ సమస్య వస్తుంది. అప్పుడందులో politics enter అవుతాయి. తద్వారా శక్తిప్రధానమైన ప్రాంతాలు రాజకీయాలకు ఆవాలమవుతాయి వీటిని తీసివేయడంతో చాలామంచిపని చేశారు. ఎందుకంటే, పూర్తిహక్కులు ట్రస్టీ: మెంబర్సుకు యిచ్చినప్పుడు తిరిగి ఏరియాకమిటీలను ఏర్పాటుచేయడం అనవసరమని నేను భావిస్తున్నాను. తరువాత, యిందులో యింకొక ముఖ్యవిషయంవుంది. మనవద్ద

ఆఫీసర్లు యింతమంది ఎందుకు? మొత్తం 9429 దేవాలయాలువుండగా, యిక్కడ యీఅధికార్లు చేయవలసిన పనేమిటో నిర్వహణలేదు. అసలు వీటిపై ఎంతఆదాయం వస్తుందో తెలియకుండా యింతమంది ఆఫీసర్లను పెట్టడం సబబుకాదు అనుకుంటు న్నాను ఎందుకంటే- మద్రాసురాష్ట్రంలో మనకంటే ఎక్కువదేవాలయాలు వున్నట్లుగా తెలుస్తున్నది. అయినప్పటికి, కమిషనర్, డిప్యూటీ కమిషనర్, అసిస్టెంటు కమిషనర్ వున్నారు, ఏరియాకమిటీలు వున్నాయి. ఇక్కడ జాయింట్ కమిషనర్ అనీ, యింకా యింతమందిని పెట్టడం సబబుకాదని నేనుకూడా అనుకుంటు న్నాను. ఇంకొకటి. అవకతవకలు జరుగుతున్నాయని ఎక్కడయినా జరుగుతున్నప్పుడు అక్కడ రద్దుచేసినతరువాత కొత్తచైర్మన్‌ను ఎన్నుకొనడానికిగాను కొత్తట్రస్టీ యీ సమయంలోపల ఏర్పాటుకావాలనే పిరియడ్ యిందులో సూచించలేదు మద్రాసు ఆక్టులో ఒకకమిటీని రద్దుచేసినతరువాత 'within six months' కొత్తకమిటీ ఏర్పాటు కావాలనివున్నది. ఇందులో 'two years' అన్నారు ఇదిచాలా ఎక్కువసమయం. ఇక్కడకూడా 'six months' అనిపెడితే బాగుంటుంది లేకపోతే దేవాలయాల పరిపాలన సక్రమంగా జరగడానికి అవకాశంవుండదు అలాగే ట్రస్టీ మెంబర్‌షిప్పు విషయంలో age 25 years above అన్నారు అయితే, ఎంతవరకు? మద్రాసు ఆక్టులో 70 years అన్నారు మనవద్ద 70 years దాటినవారుకూడా వున్నారు ఈవిషయాన్నికూడా దృష్టిలోకి తీసుకోవలసిందిగా మంత్రిగారికి మనవిజేస్తున్నాను. ఈనాడు దైవభక్తి తగ్గిపోతున్నది. దీనికి అనేకకారణాలున్నాయి. ఈరోజుల్లో దేవున్నికూడా mis use చేయడం జరుగుతున్నది రెండు, మూడు సంవత్సరాల కొకసారి కొంతమందికలిసి శంకరుడు వెలిశాడని లేక యింకొక దేవుడు వెలిశాడని ప్రజలను మోసంచేస్తున్నారు. ఈరకమైన quack gods, goddess ఎక్కువ అయిపోతున్నారు ఉదాహరణకు క్రిందటిసంవత్సరం ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలో అక్కడి temples లో పనిచేసేవారే శంకరుడుపుట్టాడని ఒకపెద్ద ఆకర్షణ కలిగించారు. ఢిల్లీనుండి, మొత్తందేశంలోని అన్నిప్రాంతాలనుండి జనం విపరీతంగా వచ్చారు. ట్రెయిన్సు, బస్సులు విపరీతంగా రష్‌గావుండేవి. విపరీతంగా డబ్బు వచ్చింది. గవర్నమెంటుకు తెలిస్తే పట్టుబడిపోతాము, ఆకొద్దరోజుల్లోనే ఎక్కువడబ్బు కాజెయ్యాలనే వుద్దేశంతో యాత్రికులు ప్రతిసోమవారం రావాలని, అలా మూడువారాలు రావాలనిపెట్టారు చాలాడబ్బువచ్చింది ఆతర్వాత కొద్దిరోజుల్లోనే తెలిసిపోయింది దానికియిదంతా తమాషాఅని శంకరుడు ప్రత్యక్షమయ్యాడని కూర్చున్నవాడికి, ఆడబ్బు పంచుకునే యితరులకే పంచుకునేచోట పోట్లాటరావడంతో యిది అందరికీ తెలిసిపోయింది, బోగస్‌అని. ఇప్పుడు అక్కడికి ఒక్కమనిషికూడా రావడంలేదు. ఈవిధంగా దేశంలో చాలాచోట్ల జరుగుతున్నది. దీనివలన డైరెక్టుగాను, యిన్‌ డైరెక్టుగాను దైవంపై విశ్వాసం తగ్గిపోవడానికి అవకాశంకలుగుతుంది. అందువలన యిటువంటివాటిని అరికట్టడానికి యిందులో ఏప్రొవిజన్ లేదు, ఇంకొకటి తిరుపతి దేవస్థానంవుంది. అక్కడ యింతడబ్బు యిచ్చినవారికి యీటిక్కెట్టు, యింతయిచ్చిన వారికి యీటిక్కెట్టు అని ఎక్కువడబ్బు చెల్లించేవారికి ముందు దర్శనంఅయ్యేట్లుగా ఏర్పాట్లువున్నవి. అది సరియైనపద్ధతికాదు. కనీసం దైవంముందుఅయినా అందర్నీ

సమానమే అనే వాతావరణం కలిగించేట్లుగావుండాలి. అందుకు ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను.

మరొకవిషయం కొన్ని temples సెంట్రల్ గవర్నమెంటు ఆక్టుక్రిందకు వస్తున్నవి అవిపూర్తిగా neglect చేయబడుతున్నవి. ఉదాహరణకు వరంగల్లులోవి వెయ్యిస్థంభాలగుడివుంది చాలాబ్రహ్మాండమైనది. రాతిచెక్కడం చాలాగొప్పగా వున్నది. అక్కడకు వెళ్ళినప్పుడు 'దీనినెందుకు neglect చేస్తున్నారని నేనుఅడిగితే, యిది సెంట్రల్ గవర్నమెంటుక్రింద ఉన్నది, స్టేటుగవర్నమెంటు చేసేదేమీలేదు' అన్నారు. అదిచాలా చారిత్రాత్మకమైన దేవాలయం. ఇవి ఎందువలన కొన్ని సెంట్రల్ గవర్నమెంటు క్రింద కొన్ని స్టేటు గవర్నమెంటుక్రింద వుండి neglect కావబడుతున్నవో నాకు అర్థంకావడంలేదు.

శ్రీ పి. వి నరసింహారావు :—అది ఆర్కాయలజీకి సంబంధించినది. పూజా పునస్కారంలేని దేవాలయాలమాటలేదు ఇక్కడ మనం పూజాపునస్కారాలువుండి ఎండోమెంట్సు క్రిందకువచ్చే వాటివిషయం ఆలోచిస్తున్నాం.

శ్రీ పి రాజగోపాలనాయుడు :—పూజాపునస్కారం లేకపోయినా ఆస్తివున్నదా?

శ్రీ పి వి. నరసింహారావు :—ఆస్తిలేదు

శ్రీ కె. రాజమల్లు:—పాతకాలంలో వ్రాసిన గ్రంధాలు అట్లాగే వుండిపోయాయి ఆ పుస్తకాలనన్నిటినీ తెలుగులోకి ట్రాన్స్‌లేట్ చేయించి ఇంగ్లీషులోకిగాని అచ్చు వేయించాలి. ఈ వచ్చే డబ్బంతా యూనివర్సిటీలకు ఖర్చు చేస్తున్నారంటున్నారు. కమ్యూనిస్టుపార్టీ వారుకూడ ఆవిధంగా చెప్పడం విచిత్రంగా వుంది. మనది సెక్యులర్ స్టేట్, బిల్లులో మంత్రిగారు పొందుపరచినది సరైనదే. ఎడ్యుకేషను అభివృద్ధిలో కూడ విశ్వాసం, నైతిక విలువలు వస్తాయి. హిందు సిద్ధాంతం గురించి ఒక స్కూలు పెట్టమని చెప్పడం అది అవసరం లేదు. ఇన్‌స్టిట్యూషన్స్ కోసం చేసే ఖర్చు సరిగానే ఖర్చు అవుతోంది, అది సరైనదేనని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. రాంగోపాలరెడ్డి:— అధ్యక్షా, చాలాకాలానికైనా యీ మంచి బిల్లు తెచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను ఈ బిల్లులో మూడు ముఖ్యోద్దేశాలున్నాయి. ఒకటి, తెలంగాణాలో వేరే చట్టం అమలులో వున్నది, ఆంధ్రప్రాంతంలో వేరే చట్టం అమల్లో వున్నది. యీ రెంటినీకూడ ఒక చట్టం క్రిందకు తెచ్చి ఒక కమిషనరు క్రిందకే తేవాలనేది. రెండు, దేవాలయాల ప్రాపర్టీకి సంబంధించిన తగాదాల విషయం ఒక జాయింటు కమిషనరుకు అప్పగించి వాటి నిర్వహణ జరిపించాలనేది. మూడవది, దేవాలయాలకు వచ్చే ఆదాయం మాక్జిమం ఎవర్టు చేసి మాక్జిమం ఆదాయం సంపాదించి దేవాలయాల ఉద్ధరణకోసం వినియోగపరచాలనేది, ఈ మూడు అంశాలమీద ప్రభుత్వం బిల్లు తెచ్చినందుకు మరొకసారి అభినందిస్తున్నాను. ఇదివరకు ఆంధ్రప్రదేశ్‌లో రెండు శాసనాలున్నప్పుడుకూడ మంచి కార్యక్రమం జరిగింది. చట్టం ఎంత చక్కనిది అయినాగాని దానిని అమలు చేసేవారిమీద

ఆధారపడి వుంటుంది కమిషనరుగారు గత ఒకటి, ఒకటిన్నర సంవత్సరాలనుంచి చేసిన కృషి ఫలితంగా మంచి వాతావరణం ఎన్నోచోట్ల ఏర్పడింది. రాజమల్లుగారు ఆవైపునుంచి మాట్లాడి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్సుకు కూడ యీ పైకం ఖర్చు చేయాలన్నారు నేను దానిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను ఎడ్యుకేషనుకోసం మనం 33-34 కోట్ల రూ లు ఖర్చు చేస్తున్నాము ఇంకా అదనంగా కావాలంటే ప్రభుత్వం అదనంగా ఖర్చు చేయాలి కాని మతానికి సంబంధించిన యీ పైకం ఎక్కడనో ఖర్చుచేయడం మంచి పద్ధతి కాదు వేములవాడ టెంపుల్ కమిటీనుంచి పైకం తీసుకువచ్చి ఎస్. ఆర్ ఆర్. కాలేజి పెట్టారు కరీంనగరంలో. తిరుపతి దేవస్థానం నుంచి పైకం తీసుకువెళ్లి హార్స్లీ హిల్స్ మీద పబ్లిక్ స్కూలు పెట్టడానికి ఖర్చు చేస్తున్నారు పబ్లిక్‌స్కూలుకు దేవాలయాలకు ఏమైనా సంబంధం వుందా, పొంతనవుందా అని అడుగుతున్నాను దేవాలయాలకు పబ్లిక్ స్కూలుకు నూరామడల దూరం వుంటుంది. తెలంగాణాలో షేక్‌మియాకు గోకులాష్టమికి సంబంధం ఏమైనా వుందా అంటుంటారు. దేశంలో హిందూస్ అభివృద్ధికోసం ఖర్చు చేయవచ్చు. వెనుకబడిన హరిజనులకోసం ఖర్చు చేయవచ్చు ప్రభుత్వం యిస్తున్న పైకం అందుకు చాలడం లేదు. హరిజన హాస్టల్స్ ఎక్కువ పెట్టవచ్చు. వారికి స్కాలర్‌షిప్స్ ఎక్కువగా యివ్వవచ్చు సెంట్రలు గవర్నమెంటు, స్టేటు గవర్నమెంటు నుంచి యిచ్చే స్కాలర్‌షిప్స్ వున్నాయి దేశంలో హరిజనులను ఇతరులను చూస్తే ఎంతో భేదం కనుపిస్తోంది అది మన మతానికే ఒక నల్లటి మచ్చలావుంది. అది మాపడానికి ప్రభుత్వం వీటినుంచి పైకం తీసి ఖర్చు చేస్తే బాగుంటుంది దేవాలయాలలో పండితులు, వేదం చదువుకున్నవారు వున్నారు. ఘనాపాటీలు వున్నారు వారిని ప్రోత్సహించాలి వేములవాడ టెంపుల్ దగ్గర నేను స్వానుభవంతో చెబుతున్నాను. అక్కడ మంచి పండితులు వున్నారు, వారంతా 50 సం. లు పైబడినవారే, ఒక్క పిల్లవాడు 20-25 సంవత్సరములవాడు మాత్రం వున్నాడు పోనుపోను వేదం చదువుకున్నవారే మన దేశంలో వుండరేమోనన్న భయం నాకున్నది. కాబట్టి ప్రభుత్వం వేదాధ్యయనం చేసే పండితులను ప్రోత్సహించాలి కావలసివుంటే కొంత పెన్షనులు యివ్వాలి. ప్రభుత్వం నామినేషను పద్ధతి పెట్టింది. అట్లా నామినేట్ కాబడేవారు దేవాలయాలను గౌరవించే వ్యక్తులు కావాలి పండితులు, వేదాధ్యయనం చేసేవారిమీద గౌరవభావం కలవారు కావాలి. పండితులను, పూజార్లను ఇల్‌ట్రీట్ చేయడం మంచిది కాదు. మనం మెట్రిక్, బి ఎ పాస్ అయిన మనిషికి కొన్ని ఇంగ్లీషు ముక్కలు వచ్చాయని ఎంతో గౌరవం యిస్తాము ఈ జీవితంలో వాళు ఇంకొక 20 సంవత్సరాలు వేదం చదువుకున్నా రాదు, ఇంగ్లీషు చదువవచ్చు. ఇప్పుడు వేదం చదువుతున్న పండితులకు గౌరవం లేకుండా చేస్తున్నారు. నామినేషను చేసేటప్పుడు సంస్కృతం చదువుకున్నవారిని, సంస్కారం వున్నవారిని నామినేట్ చేస్తే మంత్రిగారికి పుణ్యం వుంటుంది. దేవాలయం కమిటి ట్రస్టీలను ఏర్పాటు చేసేటప్పుడు ఛైర్మనుకైనా కనీసం సంస్కృతం రఘువంశం చదువుకున్నవారినైనా వేయాలి, అది మినిమం టెస్టు క్రింద పెట్టాలని కోరుతున్నాను. నామినేషను అవేటప్పటికి 5-6 నెలలు ముందునుంచే పైరవి చేస్తున్నారు. కొ...[illegible]

షుగర్ ఫ్యాక్టరీలలో డైరెక్టరులకంటె యీ టెంపుల్స్ విషయంలో ఆ కన్సెర్న్డ్ మంత్రినే గాక మొత్తం మంత్రులందరినీకూడ యిబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రభుత్వం ఇటువంటి విషయాలలో జాగ్రత్తగా వుండాలి. ముఖ్యమంత్రిగారు జాగ్రత్తగానే వుంటున్నారు. గత పది, ఆయిదు సంవత్సరాల ఇంప్రూవ్‌మెంటు కంటె దేవాలయాలలో యీ ఒక్క సంవత్సరంలో చాలా తృప్తికరంగా అభివృద్ధి అయింది. ప్రభుత్వం అదే ధోరణిలో వ్యవహరించాలి. సి పి. రామస్వామి అయ్యరుగారు ఒక సమగ్రమైన రిపోర్టు యిచ్చారు దేవాలయాలనుంచి వచ్చే ఆదాయాలు హిందువుల జీవిత విధానాన్ని అభివృద్ధి చేసేందుకు వినియోగించాలని, ఆధ్యాత్మిక విలువలు ఎక్కువ చేసేందుకు వినియోగించాలని చెప్పారు. ప్రభుత్వం వాటిని దృష్టిలో పెట్టుకొని తు చా. తప్పకుండా చేస్తే బాగుంటుంది. ధర్మకర్తలు వున్నారు. వందలకొలది అప్లికేషనులు వస్తున్నాయి. ఎంక్వయిరీ చేస్తున్నారు కాని వాటిలో కొంచెం సత్యం వున్నప్పటికీకూడ వారిని ఎలిమినేట్ చేస్తేనే బాగుంటుంది. దేవాలయాలకు అక్కడక్కడ యీనాములు వున్నాయి. ఈనాముల అబాలిషన్ జాయింట్ సెలక్టు కమిటీలో నేనుకూడ సభ్యునిగా వున్నాను. ఆ యీనాములను అట్లాగే వుంచితే బాగుంటుంది. రైత్వారీ పట్టాలు యిచ్చివేస్తే ప్రభుత్వానికి ఆదాయము వస్తుంది కాని ప్రభుత్వానికి ఆదాయమే కావాలనుకుంటే ఏ సేల్సు టాక్సువంటి మీదనో ఒక పైస ఎక్కువ చేస్తే మంచి ఆదాయం వస్తుంది. ప్రజలను దైవభక్తిగలవారు గాను, విజ్ఞానవంతులుగాను చేయాలనుకున్నప్పుడు దేవాలయాలకు ఎక్కువ ఆదాయం వచ్చేటట్లు చూడాలి దేవాలయాల స్టాఫ్—యీ బిల్లులో ఎన్విసేజ్ చేసినది మినిమం స్టాఫ్. అది తక్కువ చేయాలని కాదు. వారికి కొరతవుంటే ప్రభుత్వ ఖజానా నుంచి యివ్వాలి. మనది సెక్యులర్ స్టేటు కాని ఇర్రెలిజియస్ స్టేటు కాదు. మంత్రులు చాలమంది ప్రొద్దున్నే నామం పెట్టుకుని వస్తున్నారు. చాల సంతోషం. ప్రభుత్వ ఖజానానుంచి కొంత పైకం-తక్కువపడితే యిస్తే ఎవ్వరూ ప్రభుత్వంమీద దురుద్దేశం ఆపాదించరు, అట్లా ఆపాదించినా లెక్క చేయవలసిన విషయంకాదు. టెంపుల్స్‌లో వుండే పవిత్రతను, క్లీన్‌నెస్‌ను మెయిన్‌టెయిన్ చేయాలి. ఎండోమెంటు స్టాఫ్—సూపరింటెండెంట్ లెవెల్‌లో ఒకరిద్దరు ఆఫీసరులు నాకు తెలుసు. వారు చాలా నిర్మొహమాటంగా, బాగా పని చేస్తున్నారు. అటువంటి వారికి కావలసివుంటే యింకా కొంత ట్రెయినింగు యిచ్చి ఆధ్యాత్మిక విషయాలలో ప్రవేశం వుండేటట్లు చేసి, అటువంటివారినే అప్పాయింటు చేస్తే బాగుంటుందని మనవిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు:—అధ్యక్షా, ఈ ఎన్‌డోమెంటు చట్టాల చరిత్ర చూస్తే భక్తులు భక్తివల్లనో, భయంవల్లనో, ప్రేమపూర్వకంగానో ఇచ్చిన కానుకలు, ఆస్తులు మొదలైనవాటిని మరికొందరు దుర్వినియోగం ప్రారంభించిన తరువాత వాటిని ఎలా అరికట్టాలనేది ఆనాటి సమాజానికి కాని ప్రభుత్వానికిగాని పుట్టినబుద్ధివల్ల దాదాపు 100 సంవత్సరాలనుంచి ఈ ప్రయత్నం చేస్తూ అనేకచట్టాలు తీసుకువస్తూ వాటి సర్వసారాంశంగా ఈనాడు ఈ బిల్లు ఒక రూపంగా తీసుకువస్తున్నారు. ఇంత వరకు ఉన్న చట్టాలను ఎంత వరకు అమలు చేసారు, దుర్వినియోగం ఎంతవరకు

ఆపారు, దానివల్ల ఫలితాలు ఏమిటి, ఆస్తులు ఎంతవరకు బాగుపడ్డాయి, దానికి వచ్చే సొమ్ము ఎట్లా వస్తోంది ధర్మకర్తలు ఏమి చేస్తున్నారు. వీటన్నింటి గురించి మొత్తంమీద ఈ సందర్భంలో కొన్ని వివరాలు ఇవ్వాలి ఆ వివరాలు మనవద్ద లేవు. తెలంగాణాకు సంబంధించినంతవరకు ఈ సమాచారం రావడం కష్టం అన్నారు, కావచ్చును. కాని ఆంధ్రకు సంబంధించిన వివరాలను ఇవ్వ వచ్చును ఇది ఆంధ్రకు సంబంధించిన బిల్లు మాత్రమే కాదు • మద్రాసు రాష్ట్రం నుంచి వచ్చిన వారసత్వపు చట్టాన్ని అనుసరించి షెడ్యూల్సులో ఆంధ్రప్రాంతంలోని దేవాలయాలను గురించి ధర్మ సంస్థలను గురించి మఠాలను గురించి వివరాలున్నాయి ఈ మధ్యకాలంలో ఏమి చేసినది అర్థం కాదు. ఈ సందర్భంలో ఆంధ్రకు సంబంధించిన సమగ్రమైన సమాచారం ఇచ్చినా బాగుండేది ఆ సమగ్ర సమాచారం లేదు ఈ బిల్లుకు సంబంధించినంత వరకు ఇంకా ఎక్కువ సమాచారం కావాలి. లాకమిషన్ రిపోర్టులు కావాలని ఇతర రిపోర్టులు కావాలని సభ్యులు అడుగుతూ వచ్చారు ఒక విచిత్రమైన పరిస్థితి ఏమి అంటే సెలక్టు కమిటీ సభ్యులకు information రావడం కష్టం. కొన్ని సందర్భాలలో అక్కడి సమాచారం కావాలంటే తలప్రాణం తోకకు వస్తుంది. ఇంతపెద్ద సభలో అందరికి ఇవ్వాలంటే కష్టంగానే భావించవలసి ఉంటుంది ఇస్తే బాగుంటుంది, ఉపయోగ పడుతుంది. చివరకు ఇదంతా అరణ్యరోదనంగానే ఉంటున్నది. ఈ చట్టంలోని విషయాలు చూస్తే ఇదివరకు చట్టాలకంటె కొంత improvement ఉన్నది. ఆదాయాలలో leakage అరికట్టే ప్రయత్నం కనిపిస్తోంది. సిబ్బందిని అదుపులో పెట్టాలని కనిపిస్తోంది క్రొత్త ఉద్యోగాలను వేయడం, అధికారులు అదనంగా load చేయడం కనిపిస్తోంది. మరొకసారి పునర్విచారణ చేయవలసి ఉన్నదా, దేవాలయాలు పెరిగినవా, ఆస్తులు పెరిగినవా, ఇది అవసరమా, జాయింట్ కమిషనర్‌ను వేసినంత మాత్రంచేత అదుపులోనికి వస్తాయా, ఉన్నవారు చేయలేరా ఇవన్నీ సెలక్టు కమిటీలో చూడడానికి అవకాశం ఉంటుంది. ఆంధ్రకు సంబంధించి ఆరువేల దేవాదాయాలు ఉన్నవని అందులో దేవాలయాలు ఎక్కువకాని మఠాధిపతులు తక్కువగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బిల్లుకు సంబంధించి ఒక లక్షణం కనిపిస్తోంది. ఈ బిల్లుకే ప్రతి బిల్లునకు కనిపిస్తున్న లక్షణమే అది. It has become the feature of th day and feature of the Government. ఎక్కడ చూచినా నామినేషన్ తప్ప మరొకటి కనిపించడం లేదు. అదే slogan, అదే order ఇక్కడ కనిపిస్తోంది. ట్రస్టు బోర్డు మెంబర్లు అందరుకూడా నామినేషన్లే, వారికి అనర్హతలు ఏమిటో చెప్పారు Moral turpitude ఉండకూడదు అన్నారు. Insolvent కాకూడదు అన్నారు. ఖైదులోపడితే కొంతకాలమైన తరువాతకాని వేయకూడదన్నారు. ట్రస్టుబోర్డు మెంబరుగా ఉండడానికి అర్హతలు ఏమిటో మాత్రం చెప్పలేదు Negative గా అనర్హతలను చెప్పడమే కాకుండా అర్హతలు ఏమిటి—ఏమైనా పుస్తకాలు పెడతారా, పరీక్షలు పెడతారా, వారిని ఏ విధంగా నిర్ణయిస్తారు అనేది కనిపించకపోవడానికి కారణం ఒక పద్ధతి, ప్రమాణం ఆలోచనలో లేదని అనుకోవాలి అసలు లేకపోలేదు వారి ప్రమాణం ఏమిటో; అనేకసార్లు వింటూంటాము. దేవాలయాల మంత్రిగారు కాని మంత్రిణిగారు కాని

అనేకసార్లు సమాధానం ఇస్తూ వచ్చారు. భక్తి ప్రధానమైనటువంటి వారినే వేస్తామని చెబుతూంటారు ఆ భక్తి ఎవరియెడల — దేవుని యెడలనా, the gods of the river Musi యెడలనా? మూసీనది ఒడ్డున దేవతల యెడల భక్తియా. దేవుని యెడల భక్తి నా — ఏది కొలత అంటే the gods of the river Musi యెడల భక్తి ఉన్నవారినే తీసుకుంటున్నారు. అదే కొలబద్ద తప్ప మరేమీ లేదని అర్థం చేసుకోవలసి ఉంటుంది ఈ బిల్లులో అర్చకులకు వేదంలో training ఇవ్వడానికి, వేదపాఠశాలలు నడపడానికి అవకాశం కలిపిస్తోంది తప్పకుండా అటువంటి ట్రయినింగ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. అనేకమంది అర్చకులను చూస్తూంటాము. ఏ పూజచేసినా స్పష్టమైన ఉచ్చారణ ఉండదు. 'కృష్ణా' అనేది 'క్రష్నా' అంటాడు. 'మధ్యదేశే' అంటే 'మద్దెదేసే' అంటాడు. అపస్వరాలు లేకుండా శిక్షణ ఇవ్వడం అవసరం. ఇదే సందర్భంలో వారికిచ్చే జీతాలు, ప్రతిఫలం చూస్తే అదికూడా చక్కగా ఉండవలసిన అవసరం ఉంది రామస్వామి అయ్యర్ కమిటీ రిపోర్టులో మూడు నాలుగు సంవత్సరాల క్రితం వ్రాసారు — కనీసం రూ. 60 లు అయినా వారికి ఇవ్వాలని, అందుచేత ఈ రెండవ side కూడా చూడకపోతే బాగుండదు. అర్చకులు అంటున్నాము, ఆడవారి సంగతి ఏమిటి? పూజారిణిల సంగతి ఏమిటి? వారికి కూడా ట్రయినింగ్ ఇచ్చినట్లయితే, డిగ్రీపెట్టినా డిప్లొమా పెట్టినా, వారినికూడా రిక్రూట్ చేస్తే చక్కగా ఉంటుంది, అది మరచిపోవద్దని లా మినిస్టర్‌గారు దృష్టిలో ఉంచుకుంటారని పూజారిణిలకుకూడా ఏర్పాటుచేస్తారని నమ్ముతున్నాను అనేక దేవాలయాలలో చూస్తుంటాము, పుస్తకాల ప్రకారంచూస్తే ఆనాడున్న మనుష్యులు భక్తిమంతులు, దృఢమైనభక్తి ఉందని వారి మనస్సు చాలా గట్టిది అని అభిప్రాయపడవలసి ఉంటుంది. చాలా దేవాలయాలలో అనేకచోట్ల బూతుబొమ్మలు కనిపిస్తూంటాయి. రథాలమీదకూడా బూతుబొమ్మలు కనిపిస్తూంటాయి. చాలా absurd గా కనిపిస్తూంటాయి. ఈ నాటికి వాటిని ఎందుకు tolerate చేయాలో అర్థం కాదు. ఈ మధ్యకాలంలో కట్టిన రథాలు, చిన్న దేవాలయాలకుకూడా ఈ బూతు బొమ్మలు వేస్తున్నారు ఈ బూతును ఎంతవరకు సహించాలో అర్థం కావడంలేదు. దానిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను తిరుపతికి సంబంధించి అక్కడ సదుపాయాలు పరిస్థితి ఇంతకుముందే విన్నాము. అన్నింటికంటె ముఖ్యమైన విషయం ఒకటి ఉన్నది. ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు ఇదివరకు యాత్రికులు పోయినప్పుడు మామూలుగా వెడుతూండేవారు, ఇది వరకు అలవాటులేనిది ఒక క్రొత్త నిబంధన ఏర్పాటు చేసారు. అది అమలులోకి వచ్చిందో లేదో తెలియదు. యాత్రికులు దేవుని దర్శనార్థం వెళ్లినప్పుడు షర్టు, బనీను, వంటి మీద గుడ్డాలేకుండా పోవాలని క్రొత్త నిబంధన ఏర్పాటు చేసారు. ఇతర దేవాలయాలలో ఇటువంటి నిబంధన ఉన్నది అంటున్నారు. చొక్కావుంటే భక్తి కాదా, లేకపోతేనే భక్తియా? ఆలోచిస్తే షర్టు ఉంటేనే బాగుంటుంది; వంటిమీదగుడ్డ ఉంటేనేబాగుంటుంది. ఆ rush లో చెమటలో కొంత అయినా protection గా ఉంటుంది, contagious కాకుండా ఉంటుంది. షర్టులు లేకుండా rush లో ఒకరినొకరు త్రోసుకుంటూంటే ఎట్లా వుంటుందనేది వేరు వర్ణించడంకూడా మంచి పనికాదు అనుకుంటాను. షర్టుల నేమకోడం విషయంలో ముఖ్యమంత్రిగారు

relaxation ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ఆఖరు విషయం—అనేక విషయాలలో మా జిల్లాను చిన్నచూపు చూస్తున్నారని complaint ఉన్నది. దగ్గర దగ్గరగా 70 దేవాలయాలు మా జిల్లాలో ఉన్నాయి. వాటిని చూచినవారు లేరు, రక్షించినవారు లేరు. నాలుగైదు సంవత్సరాలక్రితం లెక్కలుచూస్తే, అలో లక్ష్మణా అంటూరిపేర్లు కోసం చూస్తున్నాయి. వాటినిగూర్చి పట్టించుకొన్నవారులేరు. అక్కడ ద్వారకాతిరుమల అని ఒక దేవాలయం ఉన్నది. Haves, have-nots అని చెప్పారు. దేవుళ్లలోకూడా haves, have nots వున్నారు. మాది have not దేవుడు, ఎటువంటిశ్రద్ధ అక్కడ కనిపించదు. వచ్చే ఆదాయం తక్కువ. ఉన్నభూమి బంజరుభూమి. మెట్ట ప్రాంతం అవడంవల్ల ఆస్తిపాస్తులు తక్కువ. అక్కడ కనీస సౌకర్యాలుకూడా యాత్రీకులకు లేవు. ఒకే విషయం చెబుతాను—మరుగు సౌకర్యంకాని స్నానాలసౌకర్యంకాని ఎవరికి లేకుండా ఉన్నది. ఈ మధ్యకాలంలో డబ్బులు చవుక కావడంవల్ల సంవత్సరానికి మూడు లక్షలువస్తోందని వింటున్నాము. సదుపాయాలుచాలా మృగ్యంగా ఉంటున్నాయి. Hereditary trustees సూరపనేనివారి కుటుంబం 60 మైళ్ల దూరంలో ఉంది flying visits చేస్తూంటారు తప్ప అంతకంటె ఏ విధమైన కంట్రోలు లేదు. అక్కడ కావలిసిన సదుపాయాలు చేస్తారని నమ్ముతున్నాను.

***Mr. Deputy Speaker***:—The House is adjourned to 8-30 A. M. day after tomorrow.

**The House then adjourned till Half Past Eight of the clock on Monday, the 16th August, 1965.**